ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఘ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగలవారం 11 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 333 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలు విడుదల



## కేంద్ర వివక్షతోనే...
# ఆర్థిక సంక్షోభం

**కేటీఆర్ గురించి మాట్లాడడం వేస్ట్: రేవంత్ రెడ్డి**

**కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడ హక్కుల కోసం పోరాడదాం అంటే.. విపక్షాలు కుంటి సాకులతో దూరం సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి10 (అక్షరం న్యూస్)**

కేసులకు భయపడే కేటీఆర్ తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.. నేరాలు చేసే వాళ్లే కేసులకు భయపడతారని, తాను కాదని తెల్చి చెప్పారు.. రేవంత్ టీడీఆర్ స్కామ్ చేయనున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ స్పందిస్తూ, అసలు కేటీఆర్ గురించి మాట్లాడటం వేస్ట్ అని అన్నారు. కిషన్ రెడ్డి గారూ మీరు తెచ్చిన మెట్రో ఎక్కడ .
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి మెట్రో తానే తీసుకొచ్చానని చెప్పుకుంటున్నారని, ఆయన తెచ్చిన మెట్రో ఎక్కడుందో



## 39 సార్లు కాదు 99 సార్లు
# ఢిల్లీ పోతా..

**మేకేంది బాధ : సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, మార్చి10 (అక్షరం న్యూస్)**

అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. మనోహర్ లాల్ కట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఇచ్చామని మోడీ అన్నారని.. అదే ఇవ్వమని అంటున్నామన్నారు. జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోందని.. కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుందని ప్రశ్నించారు.

గండపిండేరం తొడుగుతాం..

భూసేకరణ అడ్డుకుంటుంది ఈటల, లక్ష్మణ్ అని ఆరోపించారు. ప్రాజెక్టులు ముందుకు వెళ్ళకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బీజేపీ నేతలే అని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేసి గండపిండేరం తొడుగుతానన్నారు.

## ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ కోర్టు
# సంచలన తీర్పు

**నల్గొండ, మార్చి10 (అక్షరం న్యూస్)**

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును ఇవాళ(సోమవారం) నల్లగొండ కోర్టు వెల్లడ ించింది. ఏ 2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారా గార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ





## సాగునీటి సరఫరాలో
# ఇబ్బందులు రావద్దు

**మంత్రులు ఉత్తమ్, తుమ్మల**

**హైదరాబాద్, మార్చి10 (అక్షరం న్యూస్)**

సాగునీటిని సరఫరాలో ఇబ్బందులు రాకుం డా చూడాలని, చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ



## సరిహద్దుల్లో స్పెషల్
# ఫోకస్!

**గంజాయి స్మగ్లింగ్ పై ఉక్కు పాదం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ అఖిల్ మహాజన్**



## ఆయన పార్టీకి ద్రోహం చేశారు..

**మావోయిస్టుల సంచలన లేఖ**



ఛత్తీస్‌గడ్: సంచలన ఆరోపణలతో మావోయిస్ట్ పార్టీ లేఖ విడుదల చేసింది. సౌత్ బస్తర్ డీ.వీ.సీ.ఏం సభ్యుడు మొడీయం దినేష్ అతని భార్య కళ పార్టీ డబ్బుతో పారిపోయి పోలీసులకు లొంగిపోయారు. ఇరవై ఏళ్ల ఉద్యమ జీవితంలో ఉన్న దినేష్ పార్టీకి ద్రోహం చేశారని మావోయిస్ట్‌లు లేఖలో ప్రస్తావించారు. తీవ్రమైన



## రాధాకిషన్ ముందస్తు
# బెయిల్ వాయిదా

**హైదరాబాద్, మార్చి10 (అక్షరం న్యూస్)**

ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ రాధాకిషన్ రావ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును కోర్టు వాయిదా వేసింది. గతంలో చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో

## శ్రీ చైతన్య కాలేజీల్లో ఐటీ
# సోదాలు..

**ఏకకాలంలో 6 రాష్ట్రాల్లో.. ఎందుకంటే**



**హైదరాబాద్, మార్చి10 (అక్షరం న్యూస్)**

దేశవ్యాప్తంగా శ్రీచైతన్య కళాశాలల్లో సోదాలు జరుగుతున్నాయి. తెలంగాణ, ఏపీ, ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నైలలో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో పెద్ద మొత్తంలో అక్రమ లావాదేవీలు

# శ్రీ చైతన్య కాలేజీల్లో ఐటీ సోదాలు..

నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజు తీసుకుని ట్యాక్స్ ఎగొట్టినట్లు ఐటీ అధికారులు గుర్తించారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ తయారు చేసి లావాదేవీలు నిర్వహిస్తూ%ౌ% ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్ వేర్ తయారు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. మాదాపూర్‌లోని శ్రీచైతన్య కార్పొరేట్ కాలేజీలో రికార్డులు, డాక్యుమెంట్లు, ఐటీ రిటర్నులు, పన్ను చెల్లింపు రశీదులను పరిశీలించారు. డైరెక్టర్ల కార్యాలయాలనూ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొన్ని కీలకమైన డాక్యుమెంట్లు, రికార్డులను ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. నీట్, జేఈఈ పరీక్షల కోసం ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలో జాయిన్ చేస్తూ ఉంటారు. ఒక్కో విద్యార్థిని నుంచి లక్షల్లో ఫీజ్ వసూలు చేస్తోంది యాజమాన్యం.

హాస్టల్, లైబ్రరీ పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తోంది. ఫీజుల విషయంలోనూ ఫిర్యాదుల రావడంతో ఈ కాలేజీలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలు కాలేజీలకు అనుమతులు లేవని, హాస్టల్ భవనాలకు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని తేలింది. పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. కళాశాలల యజమాన్యాలు వెల్లడించిన వివరాలు, సోదాల్లో లభించిన వివరాలను బేరీజు వేసుకుంటున్నట్లు సమాచారం. సంస్థల్లో చేరుతున్న విద్యార్థులు, ఆదాయానికి సంబంధించిన వాటిపై ఆరా తీస్తున్నారు. పన్ను ఎగవేతకు సంబంధించిన దానిపై అధికారులు దృష్టి సారించారు.

# 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీ పోతా..

సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీకి వెళ్తానని సీఎం తెలిపారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి కావల్సినవి తెచ్చుకుంటానన్నారు.రాష్ట్రానికి కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకొని వచ్చినట్లు తెలిపారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.

కేసీఆర్‌కు బలుపు...

'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళ మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు.

అది తప్పు ఏం చేయలేదు..

జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోషపడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

# ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు.

ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ..

అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

అన్ని కోణాల్లో విచారణ..

కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది.

తుది తీర్పు రిజర్వు

సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

# సందర్భం వస్తే ఆమరణ దీక్ష చేస్తా

## చిట్‌చాట్‌లో సీఎం సంచలన కామెంట్స్

**హైదరాబాద్, మార్చి10 (అక్షరం న్యూస్)**



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలతో దాడి చేశారు. కేసీఆర్‌ను ఓడించి.. సీఎం కుర్చీలో నుంచి దింపింది తానే అన్నారు రేవంత్. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుండు సున్నా వచ్చిందంటే కారణం తానేనని కేటీఆర్ గుర్తించాలని చెప్పారు రేవంత్‌రెడ్డి. స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు.. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు? అని ప్రశ్నించారు. అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ది అసెంబ్లీకి వచ్చే స్థాయి కాదన్నారు రేవంత్.

క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. కేసులకు భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్ గురించి మాట్లాడడం కూడా అనవసరం అంటూ ఎద్దేవా చేశారు సీఎం రేవంత్.

ఇక కిషన్‌రెడ్డిపైనా రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. కిషన్‌రెడ్డి నేనే మెట్రో తెచ్చానంటున్నారు.. కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణకు కిషన్‌రెడ్డి నిధులుతెస్తే సన్మానం చేస్తానని చెప్పారు. కనీసం అఖిలపక్ష భేటీకి కిషన్‌రెడ్డి రాలేదని రేవంత్ విమర్శించారు. కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి నిధులు తెస్తే వద్దంటామా..? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. రింగ్ రోడ్డు అంటే రింగ్ ఉండాలి కదా.. మరి సగం ఇచ్చి రింగ్ అని ఎలా అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి పోరాటం కోసం అఖిల పక్షం పెడితే బీజేపీ వాళ్లు రాలేదు.. కేసీఆర్ ఏమైనా అంటారనే కిషన్ రెడ్డి ఆ సమావేశానికి రాలేదేమో అని సీఎం రేవంత్ అన్నారు.

అన్ని రాష్ట్రాలను బీజేపీ సమానంగా చూడటం లేదని సీఎం రేవంత్ ఆరోపించారు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్ ఇచ్చారు.. తెలంగాణ ఎందుకు ఇవ్వడం లేదని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత .. తిరిగి కేంద్రం కేటాయించిన నిధులు ఎంత..? చర్చకు వస్తానంటే సీఎంగా తాను, భట్టి చర్చకు రావడానికి సిద్ధమని కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 99 సార్లయినా ఢిల్లీ వెళ్తానని చెప్పారు. తాను ఢిల్లీకి వెళ్లడం వల్లనే హైదరాబాద్‌లో అభివృద్ధి కావాల్సిన క్లియరెన్స్ వచ్చిందని రేవంత్ చెప్పారు.

పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీ చేయకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా..? అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి వాళ్ళు దొంగ దెబ్బ తీశారని సీఎం చిట్‌చాట్‌లో కామెంట్ చేశారు. మందకృష్ణ మాటలు%ౌ% బీజేపీ మాటలుగా కొట్టిపడేశారు. ఏపీలో అసలు వర్గీకరణే మొదలుకాలేదని తిప్పికొట్టారు. గతంలోనే %ూదీజ% పూర్తిచేసి ఉంటే ప్రమాదం జరిగేదికాదు.. చావులను కూడా రాజకీయాలకు వాడుకుంటున్నారని రేవంత్ విమర్శించారు.

## రాధాకిషన్ ముందస్తు బెయిల్ వాయిదా

ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌పై పంజాగుట్టలో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌పై ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు వేసిన పిటిషన్‌పైన సుదీర్ఘ వాదనల తర్వాత ఈరోజు వాదనలు ముగిశాయి.

తీర్పును న్యాయస్థానం వాయిదా వేసింది. చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాధాకిషన్‌రావుతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు సహా పలువురిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ రాధాకిషన్ రావు తన వాదనలు వినిపించారు. కానీ ముందస్తు బెయిల్ ఇవ్వొద్దంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో విచారణ జరపాలని, చాలా ఆధారాలను సేకరించాల్సి ఉంటుందని, కీలక అంశాలు వెలుగులోకి రావాలని ఈ క్రమంలో రాధాకిషన్‌కు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేసింది.ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసు మొదటి ఎఫ్ఐఆర్‌లో జ్యుడిషియల్ రిమాండ్ నుంచి కొద్దిరోజుల క్రితమే రాధాకిషన్ బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో రెండో కేసుకు సంబంధించి తనకు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు పూర్తి కాగా.. న్యాయస్థానం తీర్పు ఎలా ఉండబోతంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.



# ఆయన పార్టీకి ద్రోహం చేశారు..

అణచివేతకు గురైన వారు శత్రువుకు లొంగిపోతారని మావోయిస్టులు తెలిపారు. త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని 'ఆపరేషన్ కగార్' యుద్ధాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. సౌత్ సబ్ జోనల్ బ్యూరో పేరుతో మావోయిస్టులు లేఖ విడుదల చేశారు.

కాగా.. దండకారణ్యం, ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని గత కొంత కాలంగా మావోయిస్టులు కోరుతున్న విషయం తెలిసిందే. దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను, ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం హత మారుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని మావోయిస్టులు డిమాండ్ చేశారు.అడవుల్లో జీవిస్తున్న ఆదివాసీలను వెళ్లగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, అడవుల్లో ఆదివాసీలకు మావోయిస్టులు అండ అని అన్నారు. ఆదివాసీలను లేకుండా చేసి అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తోందని, దీనిని ప్రజలు, మేధావులు తిప్పికొట్టాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు.

# సరిహద్దుల్లో స్పెషల్ ఫోకస్!

**ఆదిలాబాద్, మార్చి10 (అక్షరం న్యూస్)**

: మహారాష్ట్రకు ఆనుకొని ఉన్న ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో నిఘా ముమ్మరం చేసి గంజాయితోపాటు మాదకద్రవ్యాల నియంత్రణపై ఉక్కు పాదం మోపుతామని ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం సిరిసిల్ల జిల్లా నుండి బదిలీపై వచ్చిన నూతన ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఆదిలాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. సరిహద్దుల్లో చెక్ పోస్టుల వద్ద నిఘా మరింత ముమ్మరం చేసి గంజాయి రవాణా కు కళ్లెం వేస్తామని, అసా%శీ%ఘిక కార్యకలాపాలను నియంత్రిస్తామని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

ఆదిలాబాద్ ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులు దూరం చేస్తామని ఎస్పీ అన్నారు. రౌడీ షీటర్ల ఆగడాలు సహించేది లేదని స్పష్టం చేశారు. నూతన ఆలోచనలు, పోలీసు సంస్కరణలను పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మరింత చేరువ అవుతామన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా బదిలీపై వెళ్తున్న ఎస్పీ గౌస్ అల%శీ% కు పోలీసులు అధికారులు, వీడుకోలు పలికారు. గౌస్ అలం ఏడాది కాలంలో చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా క్రిమినల్ యాక్టివిటీస్ లేకుండా నేరాలను నియంత్రించడం, శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీచర్యలు తీసుకుంటామన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీకి అదనపు ఎస్పీ బి సురేందర్రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసీబుల్లా, ఇన్స్పెక్టర్లు సునీల్ రావు, కరుణాకర్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ తోట మల్లేష్ , పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు.

# కేంద్ర వివక్షతోనే... ఆర్థిక సంక్షోభం

చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణకు నిధులు తీసుకొస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తామని అన్నారు. ఎనిమిది మంది బిజెపి ఎంపిలున్నా రాష్ట్రానికి ఒక్క పైసా తీసుకురాలేదని రేవంత్ మండి పడ్డారు.. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులున్నా ఎటువంటి ప్రయోజనం లేదన్నారు..

అభివృద్ధి కోసం అఖిల పక్షం నిర్వహిస్తే ..

రాష్ట్ర అభివృద్ధి కోసం అఖిలపక్ష భేటీ నిర్వహిస్తే.. రాలేదని దుయ్యబట్టారు రేవంత్ . హైదరాబాద్ కు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వస్తే ఈటల వచ్చారు కానీ కిషన్ రెడ్డి రాలేదని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అఖిల పక్షంపై ఆలస్యంగా సమాచారం ఇచ్చారనే అనుకుందామని.. మరి ఖట్టర్ కూడా ముందుగా సమాచారం ఇచ్చి వచ్చారా అని సెటైర్లు వేశారు. రాష్ట్రాలను కేంద్ర సమానంగా చూడటం లేదని అంటూ గుజరాత్‌కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చారని, తెలంగాణ కు ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత.. తిరిగి కేంద్ర తమకు కేటాయిస్తున్న నిధులపై తాన చర్చకు సిద్ధమని పేర్కొన్నారు రేవంత్ ..

# సాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతికుమారి, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపితో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నీటిపారుదలశాఖ, వ్యవసాయ, విద్యుత్‌శాఖలు సమన్వయంతో పని చేసి పంట ల సాగులో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంటలు ఎండిపోకుం డా చూడాలన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడు తూ, దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు కాల్వల్లో మోటార్లు ఏర్పాటుచేసుకున్నారన్నారు. దీంతో దిగువకు నీరు వెళ్లడం లేదన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.హనుమంతరావు, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్,డీఆర్‌డీవో నాగిరెడ్డి, అదన పు డీసీపీ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సరఫరాపై శ్రద్ధ చూపాలి

జిల్లాలో సాగునీటి సరఫరాపై అధికారులు శ్రద్ధ చూపాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నా రు.సోమవారం అధికారులతో నిర్వహించిన స మావేశంలో ఆయన మాట్లాడుతూ, సాగుకు అవసరమైన విద్యుత్ సరఫరా, ప్రణాళిక ప్రకారం నీటిని వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ పాల్గొన్నారు.

# టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మార్చి10 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు సోమవారం (మార్చి 10) తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మన్ బుర్ర వెంకటేశం విడుదల చేశారు. ఈ పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ ఐడీ, మెయిన్స్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి నేరుగా ప్రాథమిక మార్కుల జాబితాను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కాగా మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ టీజీపీఎస్సీ చేపట్టిన సంగతి తెలిసిందే. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు 7 పేపర్లకు నిర్వహించారు. ఈ పరీక్షలకు 21,093 మంది హాజరయ్యారు.

టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలు ఎలా చెక్ చేసుకోవాలంటే..

తొలుత టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

హోమ్ పేజ్‌లో కనిపించే టీజీపీఎస్సీ గ్రూప్ 1 లింక్‌పై క్లిక్ చేయాలి.

అనంతరం లాగ్ఇన్ వివరాలు నమోదు చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేయాలి.

వెంటనే స్క్రీన్‌పై టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ మార్కుల జాబితా కనిపిస్తుంది.

అనంతరం పీడీఎఫ్ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

దీనిని భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచుకోవాలి.

టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

కాగా కమిషన్ తాజాగా విడుదల చేసిన గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల్లో ప్రాథమిక జాబితా మాత్రమే వెల్లడించింది. అభ్యర్థులు తమ మార్కులపై సందేహాలుంటే వచ్చే 15 రోజుల్లోగా ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి రీ కౌంటింగ్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఏవైనా పొరపాట్లు ఉంటే సరిచేసి 1:2 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు మెరిట్ జాబితాను టీజీపీఎస్సీ వెల్లడిస్తుంది.



# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ సర్కార్.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 10 అక్షరం న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని నందన గార్డెన్స్ లో ఉమెన్ డెవలప్మెంట్ మరియు చైల్డ్ వెల్ఫేర్ విభాగం వారి ఆధ్వర్యంలో మహిళల పురోగతి చర్యను వేగవంతం చేయడం అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని తెలియజేసిన గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..అనంతరంపెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం అ(శ ఎస్.ఎల్.ఎఫ్ శ్రీనిధి లోన్ ద్వార ?3,00,000 /- లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మొబైల్ టిఫిన్ సెంటర్ ప్రారంభించి మహిళా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో గెలుపొందిన మహిళామణులకు బహుమతులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రతి రంగంలో మహిళలను గౌరవించడం జరుగుతుందని రాజకీయాల్లో కూడా మహిళలకు సముచిత రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని అన్నారు. మహిళను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ సర్కార్ పని చేస్తుంది అని గుర్తు చేశారు. అనంతరం 141 సంఘాలకు గాను ?19,58,50,000/- రూపాయల చెక్కును మహిళలకు అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ మహిళలకు మరియు మెప్మా మహిళలకు జరిగినటువంటి ఆటల పోటీల



గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే గారు సందర్శించడం జరిగింది...ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు , డి.ఆర్.డి.వొ కలందిని , మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , సంక్షేమ శాఖ అధికారులు, పెద్దపల్లి మరియు సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు గార్లు, మున్సిపల్ ఏఈ సతీష్, వినయ్, అకౌంటెంట్ నాగవేణి మరియు మున్సిపల్ సిబ్బంది, మెప్మా మహిళలు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లేఔట్ లను ఎల్.ఆర్.ఎస్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయవద్దు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు, ఓపెన్ స్పెస్ ఫీజు చెల్లిస్తే 25% రాయితీ**

**సబ్ రిజిస్టర్ ల వద్ద ఎల్ఆర్ఎస్ కింద నూతన లేఔట్ దరఖాస్తు చేసుకోవాలి**

**ఎల్ఆర్ఎస్ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 10 అక్షరం న్యూస్**

ఎల్.ఆర్.ఎస్ కాకుండా అక్రమ లేఅవుట్ లలోని ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయవద్దని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఎల్ఆర్ఎస్ పై లిఅదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తోలి కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి లే ఔట్ క్రమబద్ధీకరణ 2020 పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లు ఎల్ఆర్ఎస్ కోసం నూతన దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్దీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.క్రమబద్ధీకరణ చేయని అక్రమ లే ఔట్ లలోని ప్లాట్ లను ఎట్టి పరిస్థితులలో రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి



వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు.ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ**

**10వ తరగతి పరీక్షల కోసం 41 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి**

**పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి**

**పెద్దపల్లి , ప్రతినిధి మార్చి- 10 అక్షరం న్యూస్**

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ , జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ , జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి తో కలిసి సమీకృత కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లికలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ , జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి మాట్లాడుతూ,లి మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే సుమారు 7 వేల మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 10 అక్షరం న్యూస్

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూర్ గ్రామానికి చెందిన బి.సతీష్ ఎంపీడీవో కార్యాలయం నందు ఒక రూము కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన బి.సరిత తమ గ్రామం ఆర్.ఎఫ్.సి.ఎల్ ముప్పు గ్రామమని, సింగరేణి ఆర్జి 2 ఓపెన్ కాస్ట్ మైనింగ్ పక్కనే ఉంటుందని, తాను డీగ్రి బిఎస్సి, పిజిడిసిఏ చేశానని, తనకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఉపాధి అధికారిక రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన బొంకూరి ప్రవీణ్ తమ కాలనీలో మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసన వస్తుందని, మురుగునీరు రాకుండా చేసి ఈగల నుండి దోమల నుండి దుర్గంధం నుండి విముక్తి కలిగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్



కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితంగా 2డీ ఎకో సేవలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నూతనంగా క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక ను నియమించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి - 10 అక్షరం న్యూస్**

జిల్లాలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో పేషెంట్స్ కు ఉచితంగా 2డీ ఎకో సేవలు అందించడం జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లిలోని మాతా శశి ఆసుపత్రిలో డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్, డిప్ కార్డ్ క్లినికల్ కార్డియాలజిస్ట్ ను రిక్రూట్ చేసుకున్నారు. ఆసుపత్రిలోని అన్ని రకాల పేషంట్ల కు ఉచితంగా 2 డీ ఎకో సేవలు అందించ బడుతాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు, ఆర్థో పేషెంట్లకు, జనరల్ సర్జరీ పేషెంట్లకు, ఏ ఇతర పేషంట్లకైనా ఇక నుంచి 2 డీ ఎకో సేవలు నిర్వహించబడతాయని, 2 డీ ఎక్కువ వల్ల ఆపరేషన్ చేసినప్పుడు పేషంట్లకు సేఫ్టీ ప్రమాణాలు పెరుగుతాయని, అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.



## బాలికలు, స్త్రీలపై జరిగే హింసను ఆపుదాం.

**వారందరికీ అండగా ఉందాం..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**


**జిల్లా కేంద్రంలో సఖి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే**



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 10 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని రంగంపల్లి లో తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు , వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ వారితో మిషన్ శక్తి గ్రాంట్ ద్వారా ?48 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సఖీ కేంద్రాన్ని స్థానిక అధికారులతో, నాయకులతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు గారు.ముందుగా సఖీ కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారికి అర్చకులు మరియు అధికారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో %ణబొ% వేణు గోపాల్,ప్రభుత్వ అధికారులు మరియు పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 10 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన ఆరే మల్లమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో మంజూరి ఆయన చెక్కును సోమవారం ఆరె మల్లమ్మ అల్లుడు బెల్లం శ్రీనివాస్ కు అందజేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు శశిరేఖ రామ్మూర్తి , నాగేపల్లి మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, తీగల సమ్మయ్య ,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గొర్రె నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త టెండర్ ప్రక్రియను విరమించుకోవాలి.



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 10(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీస్ ముందు గల మునిసిపల్ కాంప్లెక్స్ దుకాణదారులకు షాప్ రెంటర్స్ కు షాప్స్ ఖాళీ చేయాలని కోరుతూ, కొత్త టెండర్ వేస్తామని మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేయగా సోమవారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకి కొత్త టెండర్ ప్రక్రియను విరమించుకోవాలని షాప్ రెంటర్స్ కు మద్దతు తెలుపుతూ వారితో కలిసి బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మునిసిపల్ కాంప్లెక్స్ లో దుకాణాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారని, అందరూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారని, కొత్త టెండర్ వేయడం వల్ల వారంతా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణాల యాజమానులు విధిగా అద్దెలు చెల్లిస్తున్నారని, వారి కడుపు కోట్టోదని బత్తుల శంకర్ బాబు మున్సిపల్ కమిషనర్ ని కోరారు. కొత్త టెండర్ ప్రక్రియను విరమించుకోని, అద్దె రుసుం పెంచితే వారు విధిగా అద్దెలు చెల్లిస్తారని విజ్ఞప్తి చేశారు. కొత్తగా రిజిస్ట్రేషన్ ఆఫిస్ రావడంతో ఇప్పుడు, ఇప్పుడే వ్యాపారం ప్రారంభమైందని, ఇలాంటి సందర్భంలో కొత్త టెండర్ వేయడం వల్ల వారంతా నష్టపోయి, వారి కుటుంబాలు రోడ్డున పడుతాయని తెలిపారు. వెంటనే కొత్త టెండర్ ప్రక్రియను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్ గాదాసు రాంప్రసాద్ , షాప్ రెంటర్స్ మ్యాన మల్లేశం, పెట్టుగడి సంపత్, మాడి శెట్టి రమాదేవి, కృష్ణా చారీ , రాచకొండ సిద్ధిరాములు, మాంచాల పాపయ్య, పోగుల యాదగిరి, వెంకటరమణ, సాయిరాం, పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ సావిత్రి భాయి ఫూలే వర్ధంతి

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -10(అక్షరం న్యూస్ )

బిసి స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల ఆద్వర్యంలో మహత్మా సావిత్రీ భాయి ఫూలే వర్ధంతి సందర్భంగా డైరెక్టర్ జెల్ల. వెంకట స్వామి, సిబ్బంది కోర్డినేటర్ హరీష్, సురేష్ కిరణ్మయి ,దివ్య ,మురళి, ప్రసాద్ ,అనిత, ఫ్యాకల్టీ రవి ,విద్యార్థిని,విద్యార్థులు సావిత్రీ బాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి మాట్లాడుతూ . భారత మహిళా లోకానికి దిక్సూచి. బడుగు, బలహీన వర్గాల మహిళలకు చదువులు నేర్పించిన మొట్ట మొదటి మహిళా అధ్యాపకురాలు అని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కులమత భేదాలు లేని సమాజాన్ని రూపొందించిన సావిత్రి బాయి ఫూలే నేటి తరం మహిళలకు ఆదర్శమని పలువురు పేర్కొన్నారు. ,సమాజంలోని పెద పిల్లలే తన పిల్లలు గా భావించి అక్షర జ్ఞానంతో తమ జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలని,, యువతీ యువకులు సావిత్రీ బాయి ఫూలేను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో చదివి ఉద్యోగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యాలయం లో సిబ్బంది పాల్గొన్నారు



# పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

**రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు**
**ప్రజలకు వాస్తవ పరిస్థితులపై సమాచారం అందించాలి..**
**చుక్కనీరు వృధా కాకుండా సమర్ధవంతంగా**
**నీటి నిర్వహణ జరగాలి..**
**రబీ సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన**
**మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సి.ఎస్.**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)**

రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో కలిసి క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూలి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు.

జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు.

రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన అధికారులు, కలెక్టర్ లు వెంటనే స్పందించి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షలు బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు.

భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నవాటిని పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు, ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలుఉన్నాయని, వీటిలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు.ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీలు విడుదల చేశామని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల్లో వచ్చే తప్పుడు వార్తలకు స్పందించడంతో పాటు, జిల్లాలో రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు, సాగు అవుతున్న పంట వివరాలు, నీటి సరఫరా చేసి కాపాడిన పంట వివరాలు కూడా పత్రికల్లో ప్రచురించేలా చూడాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూలి జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం ఆందోళనలు చేయడం, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ లు వాసంతి, వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు బోర్ వేయించిన బొక్క బాల్రెడ్డి



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 10 / అక్షరం న్యూస్ :**

ప్రతి ఒక్కరు పుట్టిన నెలను చదువుకున్న బడిని మర్చిపోవద్దని అత్తాపూర్ గ్రామ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జీవిత రెడ్డి, కొమరయ్య, బక్క బాల్రెడ్డిలు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో బొక్క బాల్రెడ్డి మంచినీళ్ళ బోరు వేయించి మోటార్ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఇక్కడ చదువుకున్నందుకు తనకెంతో గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత చేయాలని అన్నారు. అవి తర్వాత చదువుకునే పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, ప్రిన్సిపాల్ శ్రీలత, పిఆర్టియు రాజేంద్రనగర్ మండల తాలూకా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సాగర్, ఉపాధ్యాయులు సాయి ప్రసాద్ రావు, రజియా బేగం, జ్యోతి, రోజా రాణి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం బాబా శోభాయాత్రలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 10 / అక్షరం న్యూస్ :**

ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే షాం బాబా శోభాయాత్రలో తనను భాగస్వాములుగా చేయడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, మైలార్దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీ శ్యామ్ మిత్ర మండల ఆధ్వర్యంలో రాంబాగ్ రామ్ మందిర్ ప్రాంగణం నుంచి కాచిగూడ రామ మందిర్ వరకు జరిగే శ్యామ్ బాబా శోబయాత్రకు తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక ప్రేరణ పెంపొందిస్తాయని అన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతగానో సంతోషంగా ఉందని అన్నారు. శ్యామ్ బాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలు, జగదీష్, పవన్, కుమార్, రాజేంద్ర అగర్వాల్, శ్రీకాంత్, అశోక్, శర్మ, సునీల్ కుమార్, వెంకటరెడ్డి, వాసు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)**

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్ ను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గదులను, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు. అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత ఎన్నికల్లో వాడిన స్టాట్యూటరీ సామాగ్రి కాకుండా ఇతర సామాగ్రిని అవసరం మేరకు వాడుకోవాలని, పనికిరాని వానిని స్క్రాప్ గా తొలగించాలని అన్నారు. భద్రతా సిబ్బందికి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వెపన్ బ్యారక్ ఇంకనూ కావాల్సిన సౌకర్యాల కల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.

జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిదులు ఎన్. తిరుమల రావు, పి. శ్రీనివాస్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి కె.ఏ. స్వామి కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బి.ఎస్. పి. పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎల్.ఆర్.ఎస్. అవగాహన సెమినార్.



## జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. పై ఏర్పాటు చేసిన అవగాహన సెమినార్ విజయవంతంగా ముగిసిందని జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు తెలిపారు. సోమవారం ఖమ్మం జెడ్పి సమావేశ మందిరంలో ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా రిజిస్ట్రార్ మాట్లాడుతూలి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన సెమినార్ విజయవంతంగా నిర్వహించామని, ఈ సెమినార్ లో నిర్మాణ సంస్థల ప్రతినిధులు, స్థలాల యజమానులు, డాక్యుమెంట్ రైటర్స్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు, రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది, పాత్రికేయులు, వెంచర్ ఓనర్స్, పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్. పై అవగాహన పొందారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పై సభ్యులు అడిగిన వివిధ సందేహాలను పూర్తిస్థాయిలో నివృత్తి చేశామని, ఎల్ఆర్ఎస్ మాడ్యూల్ ను, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సూచనలు, మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో వివరించడం జరిగిందని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. కు సంబంధించి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ టి. సంపత్ కుమార్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎస్. రమా కిషోర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ జై రామ్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాలు

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 10 / అక్షరం న్యూస్ :**

మహిళా ఉద్ధరణకు సావిత్రిబాయి పూలే చేసిన కృషి నేటికీ ఆదర్శనీయమని జై భీమ్ జై రామ్ జయంతోత్సవాల కమిటీ అధ్యక్షులు ఎడ్ల కాడి సూర్యం అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతోత్సవ కమిటీ 2025 ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. మహిళలపై అణిచివేతలు వివక్షతకు వ్యతిరేకంగా పోరాడమే కాకుండా వారి హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే ఆదర్శనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోరని బాలరాజు, కోరని శ్యామ్, పచ్చ నర్సింగ్ రావు, పచ్చ శ్రీనివాస్, సత్యనారాయణ, రాజు ముదిరాజ్, కృష్ణమా చారి, పంబాల రాజు, మంగలారం శ్రీనివాస్, గొడుగు సంజీవ, యాదమ్మ యాదవ్, దుంబాల జాన్సీ, ఎడ్లకాడి చంద్ర శేఖర్, బి.ఆర్.సుమన్, నాగులపల్లి వెంకటేష్, కవ్వగూడెం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## రవళి వెల్నెస్ సెంటర్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 10 / అక్షరం న్యూస్ :**

మహిళలు అని రంగాల్లో రాణించేందుకు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మణికొండ రవళి వెల్నెస్ సెంటర్ నిర్వాహకులు రవళి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వారోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఏడాది నుంచి ఇప్పటివరకు జీవన విధానాన్ని మార్చుకొని ఆరోగ్య నియమాలు పాటిస్తూ శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకున్న వివిధ రంగాల చెందిన పలువురు మహిళలను సీనియర్ ట్రైనర్ రవళి కమ్మని పూల చెట్లను బహుకరించారు. ఈ సందర్భంగా రవళి మాట్లాడుతూ.. ఒక మహిళ తాను ఆరోగ్యంగా ఉంటూ తన కుటుంబాన్ని ఆరోగ్యంగా ఉంచుకున్నప్పుడే ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని అన్నారు. ఈ నెల రోజులు మహిళలకు ఉచిత ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు.



# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే విజయ్



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 10 అక్షరం న్యూస్:** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు సోమవారం మండలంలోని అంకంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు గతంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం 5 లక్షల రూపాయలు ఇస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి ఎన్ని సంక్షేమ పథకాలు ఈ దేశంలో ఎక్కడ కూడా లేవు అన్నారు ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఈ సంవత్సరం ఇవ్వడం జరిగిందని నాలుగేళ్ల కాలంలో 14 వేల ఇండ్లు మంజూరు అవుతాయన్నారు మండలంలోని అంకంపల్లెను పైలట్ ప్రాజెక్టు కింద తీసుకొని గ్రామానికి రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా పథకాలు అందివ్వడం జరుగుతుంది అన్నారు అందులో గ్రామంగా అంకం పల్లెకు 119 ఇండ్లు మంజూరైనాయి అన్నారు దీంతోపాటు మరో 15 రోజులలో నియోజకవర్గంలోని 126 గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయి అన్నారు గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కానీ ఒక్క రేషన్ కార్డు గాని ఇవ్వలేదు అన్నారు. ఇప్పటికి ప్రభుత్వం 10 స్కీములు అమలు చేస్తుందని ప్రతిపక్షాలు, ఓర్వలేని వారు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్నారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం 21 వేల కోట్లతో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసింది అన్నారు. ఈ నియోజకవర్గంలో 74 శాతం మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అసెంబ్లీ ప్రతిపక్షాలు సవాల్ విసిరితే ఏ ఒక్కరు కూడా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సవాల్ స్వీకరించలేదన్నారు బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఈ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో క్వింటాలకు 20 కిలోల కటింగ్ పెట్టి రైతులను నిలువున ముంచారు అన్నారు నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గింజ కటింగ్ లేకుండా రైతులకు నియోజకవర్ వర్గంలో ఒక్క గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యవం నుంచి రైతులను ఆదుకోవడం జరిగింది అన్నారు రైతులకు సన్న వడ్లకు బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దేశంలో అధికారంలో ఉండగా రైతులకు ఎంతో మేలు చేసిందని, బిజెపి ప్రభుత్వం వచ్చిన రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నారని, రైతుల సమస్యల గురించి ఢిల్లీలో అడుగుపెడితే ఈ బిజెపి ప్రభుత్వం ఇనుప కంచెలు వేసి అడ్డుకుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజానవేన వేనసదయ్య, ఎంపీడీవో పూర్ణచందర్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ సర్పంచులు మాదాసి సతీష్, ఆకుల చిరంజీవి, యువజన సంఘ మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, దాగెటి రామచంద్రం,మాజీ ఎంపీటీసీ కొత్తూరి లక్ష్మీ మొండయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పుప్పాలగూడలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 10 / అక్షరం న్యూస్ :**



మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ అధ్యక్షుని ఆధ్వర్యంలో స్థానిక నాయకులు గుట్ట మీద నరేందర్, కుంభగళ్ల ధనరాజ్, బొమ్మ ఉపేంద్ర నాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, సుమనలిని, భానుచందర్, బొడ్డు శ్రీధర్ లు కలిసి పుప్పాలగూడ, వినాయక్ నగర్ ఫేస్ 2 పరిసర ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అందులో భాగంగా మణికొండ పరిధిలో రహదారులు పూర్తిగా పాడయ్యాయని, చెత్తాచెదారంతో నిండి రహదారులు ఉండటం దోమల బెడదతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందువల్ల డ్రైనేజీ మురుగునీరు పొంగి పొర్లడంతో దుర్గంధంగా మారిందన్నారు. భూగర్భ జలాలు అడుగంటి మీరు లేక నీటి ట్యాంకర్లపై ఆధారపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ కోతలు తీవ్రమయ్యాయని ప్రస్తుత పరీక్షల సమయంలో విద్యుత్ కోతలతో విద్యార్థులు పరీక్షా సన్నద్ధత సాధ్యం కావడం లేదని అన్నారు. ఈ సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## కొత్త టెండర్ ప్రక్రియను విరమించుకోవాలి.



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 10(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ పట్టణంలోని పాత మున్సిపల్ ఆఫీస్ ముందు గల మునిసిపల్ కాంప్లెక్స్ దుకాణదారులకు షాప్ రెంటర్స్ కు షాప్స్ ఖాళీ చేయాలని కోరుతూ, కొత్త టెండర్ వేస్తామని మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేయగా సోమవారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకి కొత్త టెండర్ ప్రక్రియను విరమించుకోవాలని షాప్ రెంటర్స్ కు మద్దతు తెలుపుతూ వారితో కలిసి బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా మునిసిపల్ కాంప్లెక్స్ లో దుకాణాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారని, అందరూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారని, కొత్త టెండర్ వేయడం వల్ల వారంతా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణాల యాజమానులు విధిగా అద్దెలు చెల్లిస్తున్నారని, వారి కడుపు కోట్టోదని బత్తుల శంకర్ బాబు మున్సిపల్ కమిషనర్ ని కోరారు. కొత్త టెండర్ ప్రక్రియను విరమించుకోని, అద్దె రుసుం పెంచితే వారు విధిగా అద్దెలు చెల్లిస్తారని విజ్ఞప్తి చేశారు. కొత్తగా రిజిస్ట్రేషన్ ఆఫీస్ రావడంతో ఇప్పుడు, ఇప్పుడే వ్యాపారం ప్రారంభమైందని, ఇలాంటి సందర్భంలో కొత్త టెండర్ వేయడం వల్ల వారంతా నష్టపోయి, వారి కుటుంబాలు రోడ్డున పడుతాయని తెలిపారు. వెంటనే కొత్త టెండర్ ప్రక్రియను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్ గాదాసు రాంప్రసాద్ , షాప్ రెంటర్స్ మ్యాన మల్లేశం, పెట్టుగడి సంపత్, మాడి శెట్టి రమాదేవి, కృష్ణా చారీ , రాచకొండ సిద్ధిరాములు, మాంచాల పాపయ్య, పోగుల యాదగిరి, వెంకటరమణ, సాయిరాం, పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేద్దాం

### - చేర్మెన్ తలారి రాణి నర్సయ్య



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -10(అక్షరం న్యూస్ )**

వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చెద్దామని పోతుగల్ ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సయ్య అన్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం పాలకవర్గ కమిటీ సర్వసభ్య సమావేశం చైర్మన్ తలారి రాణి నర్సయ్య అద్యక్షతన నిర్వహించారు పలు తీర్మానాలను కార్యదర్శి హరినాథ్ సమావేశం ముందు ఉంచారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పోతుగల్ 2025 -26 సంవత్సరపు అంచనాల బడ్జెట్ ను ఆమోదము ముస్తాబాద్ లోని తాత్కాలికంగా ఏ ఎం ఆర్ గార్డెన్ నందు ఏర్పాటుచేసిన తనిఖీ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు ఒక రూమును నిర్మించుటకు పంటల సీజన్ ప్రారంభమవుతున్నందున ఆవునూరు గ్రామంలో నూతనంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయుటకు తీర్మానము మార్కెట్ యార్డ్ పరిధిలో పలుఅభివృద్ధి నిర్మాణ పనులకు మార్కెట్ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా వారు డైరెక్టర్లతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ రైతుల సంక్షేమం అజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల రాంరెడ్డి, డైరెక్టర్లు రాగం కొమురయ్య, క్యారం రాజు, బోప్ప మారుపాక శంకర్ బద్దిపడగే ప్రతాప్ రెడ్డి, నల్ల బుచ్చయ్య, సుద్దాల రాజయ్య కదిరే సత్యము గౌడ్ సారగొండ రాములు, కుంబాల యాదగిరిరెడ్డి,లకావత్ మున్న కార్యదర్శి హరినాథ్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కాంతారావు చిత్రపటానికి పాలాభిషేకం



**మద్నూర్ /మార్చ్ 10 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల వారు ఒకే గొడుగు కింద విద్యాభ్యాసం నేర్చుకునే విధంగా ఇంటిగ్రేడ్ గురుకుల పాఠశాల విద్యాన్ని ప్రారంభించడం జరిగింది. కామారెడ్డి జిల్లాలో ఒకే ఇంటిగ్రేడ్ పాఠశాల మంజూరు జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కృషి తో నియోజక వర్గంలోని రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలానికి మంజూరు చేశారు. సోమవారం రోజున ఇంటిగ్రేడ్ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి 200 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. నియోజక వర్గం విద్య అభివృద్ధి కి తొడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్యే కాంతారావు చిత్రాటానికి మద్నూర్ కేంద్రంలోని గాంధీచౌక్ లో పాలాభి షేకం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. మద్నూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు స్వామి మాట్లాడుతూ మద్నూర్ కేంద్రానికి ఇంటిగ్రేడ్ గురుకుల భవనం మంజూరు చేయడం తో నియోజక వర్గం తో పాటు ఆయా నియోజక వర్గాల పేద పిల్లలకు కోర్పొరేట్ విద్య ఉచితంగా సమూచిత ఇంటిగ్రేడ్ పాఠశాల ద్వారా ఉజ్వల భవిష్యత్తు లభించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య విధానం అభివృద్ధి కొరకు 200 కోట్ల రూపాయలు మంజూరు చేసి విడుదల చేయడం హర్షదగ్గ విషయం అనీ తెలిపారు. మద్నూర్ కేంద్రంలో నూతన విద్య ఇంటిగ్రేడ్ పాఠశాల భవనం నిర్మాణం మంజూరు కావడటం తో అన్ని వర్గాల వారు ఎమ్మెల్యే కాంతారావు, మద్నూర్ కేంద్రానికి చెందిన యువ కాంగ్రెస్ పార్టీ ఆణిముత్యం సాయి పటేల్ (అవాల్గావ్ ) కృషికి రుణపడి ఉంటామని తెలిపారు. అలాగే సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించడం. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దరస్వర్ సాయిలు, యుత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, చౌలవార్ హన్మాండ్లు, కుషాల్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్, మొయిన్ పటేల్, గంగాధర్, బాలు యాదవ్, అముల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

### -ఎఫ్ఎల్ఎన్ జిల్లా రిసోర్స్ పర్సన్ రవి



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, మార్చి 10 అక్షరం న్యూస్:**

తెలుగు, ఆంగ్లం, గణితాంశాల్లో వెనుకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎఫ్ఎల్ఎన్ జిల్లా రిసోర్స్ పర్సన్ ఎన్. రవి అన్నారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన శ్రీరాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సునీతతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 1 నుంచి 5 తరగతుల పిల్లల ప్రతిభ అంశాలను పరీక్షించారు. పిల్లల చేత తెలుగు, ఆంగ్లం, పాఠ్యపుస్తకాలను చదివించారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులతో సమక్షా సమావేశం నిర్వహించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. చదువులో వెనుకబడిన పిల్లలకు ఉపాధ్యాయుడే దగ్గరుండి కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు చక్కగా చదువుతున్నారని, ఇంకా 100 శాతం సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య 3వ తరగతి తెలుగు ఆదర్శ పాఠ్య బోధన (మోడల్ లెసన్) చేశారు. అనంతరం శ్రీరాంపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత పాఠశాల రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. పిల్లల సాధనా పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, శ్రీవాణి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కు వినతిపత్రం

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 10 అక్షరం న్యూస్ :**

మండల కేంద్రంలో మండల తాసిల్దార్ జగదీశ్వరరావు కు తెలంగాణ రాష్ట్ర మాస్టి 45-వ్యక్తి కులాల అధ్యక్షుడు దంతనపల్లి చిన్న స్వామి, జిల్లా అధ్యక్షుడు దంతనపల్లి ధర్మయ్య వినతి పత్రం అందజేశారు. గతంలో భూములేని పేద మాస్టి కులస్తులకు భూములు ఇవ్వాలని కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు వినతి పత్రం ఇచ్చారు. అప్పుడున్న ఎమ్మార్వో జావీద్ పాషా విచారణ జరిపి తారుపల్లి గ్రామంలో గల సర్వేనెంబర్ 425 లో అర్హులైన వారికి భూమి పత్రాలు అందజేశారు. కానీ ఇప్పటివరకు భూ పంపిణీ జరగలేదు అని గతంలో ఎన్నోసార్లు ఎమ్మార్వో గారికి వినతి పత్రాలు ఇచ్చామన్నారు. కానీ స్పందన లేదని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మాసమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టి కులస్తులు పాల్గొన్నారు.

### జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో

## సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కు ఆర్థిక సహాయం అందజేత



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 10 అక్షరం న్యూస్:**

పెద్దపల్లి జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ను సోమవారం తన స్వగ్రామమైన కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్ పల్లి గ్రామంలో పరామర్శించారు. రాజశేఖర్ జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కుడికాలు కోల్పోవడం జరిగింది. జిల్లా అధికారులు రాజశేఖర్ ప్రమాదం గురించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. రాజశేఖర్ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. మనో ధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా రూ. 50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు, జిల్లా మార్కెటింగ్ అధికారి పడిగల ప్రవీణ్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా వ్యవసాయ

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో..

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా





**శేరిలింగంపల్లి మార్చి 10 అక్షరం ప్రతినిధి** కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రపంచంలో మహిళల శక్తిని ఎవరూ ఆపలేరు, ఎక్కడ స్త్రీ గౌరవం పొందుతుందో అక్కడ దేవతలు సంచరిస్తారు అని, కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత, మహిళా సృష్టికి మూలం అని, స్త్రీ లేకపోతే జననం లేదు,స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శివకుమార్, అసోసియేషన్ సభ్యులు వెంకటరమణ, చంద్రమౌళి, కాలనీ మహిళా మండలి సభ్యులు విజయలక్ష్మి, నారాయణమ్మ, వరాలు, లక్ష్మి, సుధా, వాణి, చంద్రకళ, మాధవి, భాగ్యలక్ష్మి, దేవకి, శ్రీదేవి, ఉష కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక...

### కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి..

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి -సమావేశంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఆదివారం రాత్రి మంత్రి గారు తన నివాసంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యాలకు, ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలి. ఇందిరమ్మ పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి. కాలయాపన చేయకూడదు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ లే తుది నిర్ణయం తీసుకోవాలి. ఎంపికలో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలినిర్మాణం పూర్తి అయిన 2 బి హెచ్ కే ఇండ్ల కు లబ్ధిదారులను ఎంపిక చేయాలి. అసంపూర్తిగా ఉన్న వాటిని కాంట్రాక్టర్లు పూర్తి చేయని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగునీరు, త్రాగునీరుకు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. వరంగల్ జిల్లాలోని ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగురోడ్డు కు భూసేకరణ ను వేగవతం చేయాలని మంత్రి పొంగులేటి

# సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే..

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)

చాతుర్వర్ణ వ్యవస్థ మనువాద దురాగతాల నెదిరించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన యోధురాలు సావిత్రి బాయిపూలే అని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు ..స్థానిక ఖమ్మం సోమవారం నాడు గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూతను చదువుకుని సాటి స్త్రీలకు విద్య చెప్పడానికి రాళ్లు, రప్పలు, పేడ, మీద పడుతున్న వాటిని పువ్వుల్లా భావించి లక్ష్యసాధనలో వెనకడుగు వేయలేదు పురుషులే కాదు సాటి స్త్రీల సూటిపోటి మాటలతో ఆశీర్వచనాలుగా స్వీకరిస్తూ ముందుకు సాగిన మహిమాన్విత స్త్రీ మూర్తి సావిత్రిబాయి పూలే వేల సంవత్సరాలుగా భారత స్త్రీ కి విద్య అందుబాటులో లేదు ఆ విద్య విజ్ఞాన జ్యోతినీ స్త్రీ జాతికి ప్రసాదించిన సాహసనారి....మనువాదుల చెర నుండి విడిపించి భారత స్త్రీ జాతికి విముక్తి అందించింది సావిత్రి బాయినీఅని ఆయన కొనియాడారు .భారత స్త్రీ జాతికి తొలిగా అక్షరాభ్యాసం చేసింది..బతుకు పోరు లో విద్య అవసరాన్ని విడమర్చి చెప్పింది మహిళ విద్యావంతురాలైతే జాతీయ మహోన్నతికి ఎదుగుతుందని లోకానికి చాటిచెప్పిన భారత తొలి ఉపాధ్యాయి సావిత్రిబాయి పూలేనే అని అన్నారు. సామాజిక సాంస్కృతిక పరివర్తన పోరాటాలకు స్ఫూర్తినిస్తూ




మన ఆశయాలను వాస్తవ చరణాలుగా మార్చుకునే శక్తిని అందిస్తూ నిరంతర స్ఫూర్తి ప్రదాతగా నిలవడమే సావిత్రిబాయికి మనం ఇచ్చే నిజమైన నివాళిని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్ వంశీ హరికృష్ణ పవన్ ప్రతాప్ రాజు గోపి నరేష్ సాయి రాకేష్ తదితరులు పాల్గొన్నారు...

## సావిత్రిబాయి పూలే జయంతిని , వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి ...



### ఆమెకు భారతరత్న ఇవ్వాలి..

### తెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం : సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్ అధ్యక్షతన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పూలే ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు . ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జయంతిని , వర్ధంతిని నిర్వహించాలని , స్కూళ్లలో , కాలేజీలలో చిత్రపటాలు ఏర్పాటు చేయాలని , ఆమెకు భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆమె గొప్ప సంఘ సంస్కర్త , ఉపాధ్యాయిని , రచయిత్రి , నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు . సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగి మహిళకు ఆదర్శంగా నిలిచారు . భర్త జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళలకు పురుషులతో సమానంగా విద్యావకాశాలు కల్పించడానికి కృషి చేశారు . అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మహిళ . భయంకరమైన ప్లేగు వ్యాధి తో బాధపడుతున్న వారికి సేవ చేస్తూనే మరణించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు , జిల్లా సెక్రటరీ మిర్యాల నాగరాజు , యం.బి.సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాసాటి హనుమంత రావు , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య , జి.వెంకన్న , రమేష్ , సుదర్శన్ , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకురాలు కొరివి ధనలక్ష్మి , యన్. సుజాత , తీగల రాము తదితరులు పాల్గొన్నారు .

## ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో పేదింటి అమ్మాయి పెళ్లికి బహు 'కరుణ'...

### - అండగా నిలిచిన శ్రీ సీతారామ సేవా సమితి...- రూ.40 వేలతో కానుకలు అందజేత...

జ్యోతినగర్, ఎన్టిపిసి మార్చి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



పేదింటి అమ్మాయి పెళ్లికి శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు అండగా నిలిచారు. దాతల సహకారంతో రూ.40 వేల విలువైన కానుకలను అందజేసి ఆ తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. రామగుండం ఎన్ టి పి సి అన్నపూర్ణ కాలనీకి చెందిన తాళ్లపల్లి జోగయ్య - జయ దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు. కూలి నాలి పని చేసుకుని పిల్లలను చదివించారు. పెద్దమ్మాయి కరుణ ఇంటర్ పూర్తి చేసింది. ఈనెల 12వ తేదీన యువతి కరుణ వివాహం నిశ్చయమైంది. హైదరాబాద్ కు చెందిన యువకుడు ఆ అమ్మాయిని ఎలాంటి కట్నం కానుకలు లేకుండానే పెళ్లి చేసుకోవడానికి ముందుకు వచ్చాడు. అమ్మాయిని అత్తింటికి ఒట్టి చేతులతో పంపించలేక , పెళ్లి వేడుక ఎలా గట్టెక్కుతుందో నిన్న దిగులుతో ఆ తల్లిదండ్రుల దీనస్థితిని తెలుసుకొని శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించి.. మేమున్నామని.... మీకేం కాదని.. ముందుకు వచ్చారు. అమ్మాయి పెళ్లి కోసం దాతల సహాయం అర్థించారు. ఇదివరకే మహిళ కిట్టి సభ్యులు రూ.20 వేలు అందించగా వాటితో పట్టు బట్టలు, బోల్లు కొనుగోలు చేసి అమ్మాయి తల్లిదండ్రులకు అందజేశారు. ఇంకా దాతలు ముందుకు రావడంతో సోమవారం రూ.40 వేలతో మంచం, బీరువా, డ్రెస్సింగ్ టేబుల్, ఇతరత్రా సామాగ్రిని కొనుగోలు చేసి సోమవారం అమ్మాయికి అందజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఇంతటి పుణ్యకార్యంకు సహకరించిన దాతలకు సీతారామ సేవా సమితి తరపున చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఐత శివకుమార్, కంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మహిళాలోకానికి సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి..

### రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)

మహిళల ఔన్నత్యాన్ని సమాజంలో చాటి చెప్పి, మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మమరువలేనివని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, క్రాంతి జ్యోతి, మాతా సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం పాల్వంచ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగాలి పాల్గొన్న కొత్వాల సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యకు దూరమై, నిరక్షరాసులుగా వున్నా మహిళలకు, బలహీన వర్గాల మహిళలకు అక్షరాభ్యాసం చేయించిన ఘనత ఆమెదేనన్నారు. గ్రామాల్లోని మహిళలకు తానే స్వయంగా అక్కడకు వెళ్లి చదువు చెప్పిన ఘనత పూలేదన్నారు. ఆమె ఆశయ సాధనకై ప్రతి క్కరు కృషి చేయాలనీ కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమానికి పాల్వంచ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ అధ్యక్షత వహించగా పాల్వంచ మాజీ జెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులుఎస్ విఆర్ కె ఆచార్యులు, పైడిపల్లి మనోహర్, కందుకూరి రాము, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, ముళ్ళపాటి శ్రీకాంత్, షేక్ షఫి, తదితరులు పాల్గొన్నారు.

## గురుదక్షిణ ఫౌండేషన్ కి కుట్టుమిషన్లు వితరణ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్ )



వైరా లయన్స్ క్లబ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ సం యుక్త ఆధ్వర్యంలో గురుదీక్షణ ఫౌండేషన్ లో శిక్షణ పొందిన మహిళలకు క్లబ్బులు ఆధ్వర్యంలో సోమవారం నాలుగు కుట్టుమిషన్లను అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ గురుదక్షిణ ఫౌండేషన్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### రాయచోటి మత ఘర్షణ ల పై ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసిన ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి - న్యాయ్)

### సమ్మాన్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)



ఖమ్మం : అన్నమయ్య జిల్లా రాయచోటి లో జరిగిన మత ఘర్షణ లు ఎంతో గర్హనీయం, చాలా బాధాకరం , అన్నదమ్ముల వలె కలిసి ఉండే హిందూ ముస్లిం ల మధ్య మత చిచ్చు విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిని పోలీసు వారు నిఘా సంస్థలు గుర్తించి కఠినంగా శిక్షించేలా చూడాలని సాదిక్ షేక్ కమిషన్ ను కోరారు . ఆంధ్ర రాష్ట్ర డీజీపీ , రాయలసీమ రేంజి ఐజి , అన్నమయ్య జిల్లా ఎస్పీ , కలెక్టర్ , కడప అన్నమయ్య జిల్లా జైల్ అధికారులను పార్టీ గా చేసి విచారణలు వేగవంతం చేసి సత్వర న్యాయం చేయాలని అన్నరు . ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ నమాజు ఖురాన్ పఠనం తో దాన ధర్మాలు చేసే నెలలో మైనారిటీ సమాజం వారిని ఇబ్బందులకు గురి చేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉండొచ్చు అని తెలిపారు . సామాజిక మాధ్యమాల్లో వివాదాస్పద పోస్టింగ్ ల నుండి దూరంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు . ప్రతిఒక్కరూ కుల మత రాజకీయాలకు అతీతంగా ఖండించాలని , శాంతి ఐక్యత మరియు సాధారణ పరిస్థితులు ఏర్పడే లా బాధ్యత కలిగిన పౌరులు గా వ్యవహరించాలని హితవు పలికారు . మైనారిటీ కు చెందిన వారిని ప్రార్థన కొరకు వెళ్లిన అమాయకులను 500 పైగా అనుమానితులు గా చేర్చడం బాధాకరమని , విచారణలు , అనుమానితులు అంటూ ఇప్పటి వరకు 70 మందికి పైగా అరెస్టు లు చేయడం అందులో మైనర్లు కూడా ఉండటం పై సాదిక్ షేక్ విచారం వ్యక్తం చేశారు . డిజిటల్ టెక్నాలజీని వాడుతూ నిందితులను గుర్తించి విచారణలు చేపట్టాలని అనుమానితులు గా ప్రతి ఒక్కరినీ అరెస్టు లతో, హింసించరాదని కోరారు . పోలీసులు ఫైల్ చేసిన ఎఫ్ ఐ ఆర్ రిపోర్ట్ లలో ఆర్ఎస్ఎస్ విహెచ్పి సంస్థల సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు గొడవ జరుగుతున్న డ్యూటీ సి కంప్లయింట్ చేయడం పై లోతైన విచారణ చేయాలని తెలిపారు . ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ కమిషన్ పై పూర్తి నమ్మకం ఉందని రాజ్యాంగ బద్ధమైన పదవి లో ఉన్న డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ తో ఫోన్ లో కూడా రాయచోటి ఘటన పై వివరించడం జరిగిందని , మంగళగిరి ఆఫీస్ సందర్శించి మైనారిటీ కమీషన్ సెక్రటరీ నిజాం ఉద్దీన్ కి ఫిర్యాదు అందించడం జరిగింది అని , పోలీసు విచారణ పూర్తి అయ్యేవరకు రాయచోటి ప్రజలు అధికారులకు , యంత్రాంగానికి సహకరించాలని కోరారు . త్వరలో రాయచోటి పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శ చేస్తానని , ధైర్యం చెబుతూ సమ్మాన్ ఎన్జీవో తరఫున న్యాయపరంగా సామాజికంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు .

## 22న గోదావరిఖనిలో మెగా కిడ్నీ క్యాంప్


జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా గోదావరిఖని లక్ష్మీనగర్ లోని భూమరెడ్డి హాస్పిటల్ బిల్డింగ్ లోని డాక్టర్ గోపికాంత్ కిడ్నీ, ఆండ్రాలజీ సెంటర్ ఈ నెల 22, 13 తేదీలలో మెగా కిడ్నీ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గోపికాంత్ కుందారపు తెలిపారు. క్యాంపులో ఉచిత ఓపీతో రూ.3,500 విలువగల పరీక్షలు రూ.1500 లకు చేస్తారని తెలిపారు. ముఖ్యంగా షుగర్, బీపీ, కిడ్నీ స్టోన్ ఉన్నవారు ఖచ్చితంగా చెకప్ చేయించుకోవాలని, ఫార్మసీపై 20 శాతం రాయితీ కలదన్నారు. ఇతర వివరాలకు 9392935108, 7032890292 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## తెలంగాణలో ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయండి..

### లోక్ సభలో 377 నిబంధన కింద కోరిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10( అక్షరంన్యూస్)



ఖమ్మం: తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తృతంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపడుతోందని.. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. ఈ మేరకు సోమవారం 377 నిబంధన కింద మాట్లాడారు. ఎంపీ పార్లమెంట్ లో కోరిన వివరాలు ఇలా..తెలంగాణ ప్రభుత్వం పంటల వైవిధ్యీకరణ వ్యూహంలో భాగంగా పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం 91,200 హెక్టార్లు సాగులో ఉండగా, ఏటా 40,000 హెక్టార్ల వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆయిల్ పామ్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా మార్చడం, జాతీయ ఆహార చమురు సరఫరాలో గణనీయంగా దోహదపడటం ఈ కార్యక్రమం లక్ష్యం. ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ (%×జూా=-××ూ్రా=%) ఆయిల్ పామ్ పరిశోధనను నిర్వహిస్తున్న ఏకైక జాతీయ సంస్థ. తెలంగాణ విస్తరణ ప్రణాళికల దృష్ట్యా, రైతులకు శాస్త్రీయ సహకారం అందించడానికి రాష్ట్రంలో ఆయిల్ పామ్ పరిశోధన కోసం ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా అవసరం. తెలంగాణ ప్రభుత్వం పరిశోధన మరియు అభివృద్ధికి అవసరమైన భూమిని కేటాయించడానికి మరియు అవసరమైన సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ పామ్ (%చీవీజూా-ూ్రా%) సుస్థిర వ్యవసాయానికి మద్దతునిస్తూనే, నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని ప్రోత్సహిస్తుంది. కావున, గౌరవనీయులైన వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రిని దీని ఏర్పాటుకు అవసరమైన చర్యలను చేపట్టాల్సిందిగా కోరుతున్నాను.

## కాల్పుల్లో మృతి చెందిన ఎన్ టి పి సి అధికారి కి రామగుండం ఎన్టిపిసి టౌన్షిప్ కొవ్వొత్తుల ర్యాలీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఝూర?ండ్ రాష్ట్రంలోనీ ఎన్టీపీసీ కోల్ మైన్ అధికారి కుమార్ గౌరవ్ ను గుర్తు తెలియదు దుండగులు తుపాకితో కాల్చి చంపడం తో ఆయన మృతికి సంతాపంగా రామగుండం ఎన్టీపీసీ టౌన్ షిప్ లో సోమవారం రాత్రి ఉద్యోగులు అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. జార?ండ్ రాష్ట్రంలోని కేరంధారి కోల్ మైన్ లో డిప్యూటీ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న కుమార్ గౌరవ్ ను రెండు రోజుల క్రితం గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారని కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ టి పి సి ఈ డి చందన కుమార్ సమంత అన్నారు.ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు ఎన్టిపిసి టౌన్షిప్ లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అధికారుల సంఘం ఆధ్వర్యంలో క్లబ్ నుంచి కొవ్వొత్తులతో టౌన్షిప్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఉన్నతాధికారులతో పాటు అధికారుల సంఘం నేతలు మహేందర్ నవనీత్ రాథోడ్ కార్పొరేటర్ కొలీపాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బోజడ్ల శ్రీనివాస్ మృతి పట్ల నివాళి..

### కోమటి నారాయణ కుటుంబానికి పరామర్శ ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: మంగళ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోజడ్ల శ్రీనివాస్ సోమవారం తెల్లవారుజామున హఠాన్మరణం చెందగా.. విషయం తెలుసుకుని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, కొప్పుల చంద్రశేఖర్ నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోమటి నారాయణ దశ దినకర్మకు రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ హాజరై.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల వీరభద్రం, మక్కా శేఖర్ గౌడ్, వీరారెడ్డి, కొండాపురం శ్రీను, బోజడ్ల సత్యనారాయణ, వీర్లె అప్పారావు, ప్రసాద్, అనిల్ మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు మనోహర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన...

### - రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)

పాల్వంచ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక గట్టాయిగూడెం నివాసి పైడిపల్లి మనోహర్ జన్మదినాన్ని ఘనంగా జరిపారు. సోమవారం స్థానిక గట్టాయిగూడెంలోని మనోహర్ గృహానికి రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు వెళ్లి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. మనోహర్ కు బొకే, శాలువా కప్పి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీజెడ్పీ టిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్ విఆర్ కె ఆచార్యులు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, యాకుబ్, షేక్ షఫిలి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై మార్చి 20 వరకు సర్వేలు..

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -10(అక్షరం న్యూస్ )** మహాత్మ జ్యోతిబా పూలే సతీమణి అయినటువంటి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ముస్తాబాద్ మండలం నామపురం గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రి బాయి త్యాగనిరతిని, వ్యక్తిత్వ వికాసాన్ని ప్రతి మహిళ అలవర్చుకోవాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళ్తున్నారంటే అది సావిత్రిభాయి ఆనాడు వేసిన సాహసోపేతమైన పోరాటంతోనే సాధ్యమైందన్నారు.నేటి మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక సావిత్రి భాయి పూలే అని, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో

డిసిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్ల రామ్ గోపాల్ జిల్లా ముదిరాజ్ సంఘం కార్యదర్శి గొడుగు శంకర్ ముస్తాబాద్ పట్టణ మాజీ ఎంపీటీసీ కంచం మంజుల నర్సింలు, మండల ముదిరాజ్ సంఘం కార్యదర్శి గిస బిక్షపతి నామాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నర్సింలు,ఉపాధ్యక్షుడు నిమ్మల చంద్రం చీకోటి రాము రాజేశం గోపన్న గారి నర్సింలు చికోటి శేఖర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో మూడోసారి భారత్ విజయం... మాజీ ఎంపీ నామ హర్షం



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)** దుబాయ్‌లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో న్యూజిలాండ్‌పై 4 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించడం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నామ భారత్ క్రికెట్ టీంకు అభినందనలు తెలిపారు. ఈ విజయంతో భారత్ మరోసారి ప్రపంచ క్రికెట్‌లో తన ఆధిపత్యాన్ని నిరూపించుకుందని ఆయన పేర్కొన్నారు. "ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ప్రతి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో విజయాన్ని సాధించడం విశేషమన్నారు. కఠిన సాధన, మళ్లీ మళ్లీ విజయాలను సాధించే ఆత్మవిశ్వాసం జట్టులో స్పష్టంగా కనిపించడంతో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ నాయకత్వం, ఆటగాళ్ల సమిష్టి కృషి, సమర్థమైన ప్రణాళికలతో భారత క్రికెట్ జట్టు అగ్రస్థాయిలో నిలిచిందన్నారు. ఈ గెలుపు భారత క్రికెట్‌కు గర్వకారణం," అని నామ అభిప్రాయపడ్డారు. ఆటగాళ్ల స్ఫూర్తిదాయకమైన ఆటతీరుతో ఈ విజయ యాత్ర కొనసాగాలని, భవిష్యత్‌లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా అని తెలిపారు.

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### – సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 10 :**
పంట ఎండిపోయిన రైతులకు ఎకరాకు యాభై వేలు నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యడు ఎండి అబ్బాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.సోమవారం జనగామ జిల్లా పర్యటనలో భాగంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎన్నికైన జాన్ వెస్లీ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ మొట్ట మొదటిసారిగా రఘునా థపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాతో సన్మానించి పూల మాల వేసి సత్కరించారు.అనం తరం వారు అంబేద్కర్ విగ్రహా నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూగ్రామ పంచాయితీ సిబ్బంది జీతాలు ఐదు నెలలుగా పెండింగ్ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. యాసంగిలో పంటలు ఎండిపో కుండా ఉండటానికి దేవాదుల కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారి పోరాటాలు ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అలాగే ఈ నెల 12వ తేదీన అసెంబ్లీ సమావేశాలు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో పేదలకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ ఉండాలని అన్నారు.అదే విధంగా 36 గ్రామపంచాయతీలు ఉన్న మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు.ఉపాధి హామీ కూలీలకు ఏలాంటి శరతులు,కొలతలు లే కుండా రోజువారి వేతనం 600 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదవారికి విద్య, వైద్యం ఉచితంగా అందేలా ప్రభు త్వాలు చొరవచూపాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారం రమేష్,ఇర్రి అహల్య,బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్,జోగు ప్రకాష్,మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, సీనియర్ నాయకులు చంద్రయ్య,మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు మైలారం వెంకటేశ్వర్లు, నామాల గిరి,పొదల లవ కుమార్,కడారి ఐలయ్య, శాగ యాదగిరి,కడారి ఆంజనేయులు,ఆరూరి యాద గిరి,తోటకూరి నరేష్,శాగ సాంబరాజు, తుడి ఐలయ్య దోమకొండ వెంకటేశ్వర్లు తదితరులు తదితరులు పాల్గొన్నారు

## జయహొ "ఛాంపియన్స్"

### – భారత్ జట్టుకు మంత్రి పొంగులేటి అభినందనలు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10( అక్షరంన్యూస్)** ఖమ్మం : ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత్ జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. గ్రూప్ స్టేజ్ నుంచి ఫైనల్ వరకు ఒక ఓటమి ఎరుగకుండా విజేతగా నిలవడం గర్వించదగిన విషయం అన్నారు. బౌలింగ్ , బ్యాటింగ్ , ఫీల్డింగ్ మూడు విభాగాల్లోనూ సమిష్టిగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జట్టులోని ఆటగాళ్ళందరినీ పేరు పేరునా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రైల్వే బోర్డు చైర్మన్ తో ఎంపీ వద్దిరాజు భేటీ.. ఖమ్మం రైల్వే సమస్యలపై వినతి...



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)** ఖమ్మం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, ఇతర సమస్యలపై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని రైల్ నిలయంలో జరిగిన ఈ భేటీలో ఎంపీ రవిచంద్ర రైల్వే సమస్యలను ప్రస్తావించారు. పలు స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు.. కొత్త ప్లాట్ ఫాం లను విస్తరించడం, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్ల పునరుద్ధరణ, అదనపు హాల్టింగ్ లు, కొత్త రైళ్ల మంజూరు వంటి ప్రధాన సమస్యలపై బోర్డు చైర్మన్ తో చర్చించారు. ఎంపీ రవిచంద్ర ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఆయన బోర్డు చైర్మన్ కు విజ్ఞాపన అందజేశారు.

## ప్రజా సమస్యలపై మార్చి 20 వరకు సర్వేలు..

**20 నుండి 30 వరకు మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు..**
**ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి..**
**భూ సమస్యలు పరిష్కరించాలి..**
**వారబందీ రద్దు చేసి నిరంతరం నీటి సరఫరా చేయాలి..**
**వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి..**
**మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)** ప్రజా సమస్యలపై ఈ నెల 10 నుండి 20 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నామని, మార్చి 20 నుండి 30 వరకు ఆయా మండల, ము న్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా ఇంతవరకూ ఇచ్చిన హామీలను అమలు చేయ్యలేదన్నారు. గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాలు రేషన్ కార్డు లేకపోవడంతో చాలా కుటుంబాలకు అమలు కావడం లేదన్నారు. రుణమాఫీ నాలుగు ధఫాలుగా చేసినా ఇంకా పూర్తి కాలేదన్నారు. రైతు భరోసాది అదేపరిస్థితి అన్నారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేలరూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయడానికి ఉపాధి హామీ పనులకు లింక్ పెట్టడం వల్ల చాలా మంది నష్టపోనున్నారన్నారు.18 ఏళ్ళు నిండిన మహిళలకు 2500 రూపాయల పథకం ఇంకా ప్రారంభంకాలేదన్నారు. కౌలు రైతులకూ భరోసా ఇస్తామని చెప్పారే తప్ప అమలుకుపూనుకోలేదన్నారు. సన్న రకాల బోనస్ ఇంకా పెండింగ్‌లో చాలా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని చెబుతున్నారే తప్ప ఎక్కడా ఇళ్లనిర్మాణాలు ప్రారంభం కాలేదన్నారు. ఆరుగ్యారంటీల అమలు కోసం రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి సిపిఎం కార్యకర్తలు సర్వే చేయనున్నారని తెలిపారు. సోమవారం నుండి 20వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, అనంతరం 20 నుండి 30 వరకు మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు జరుగతాయన్నారు. భూభారతి బిల్లును అమలు చేసి భూ సమస్యలు పరిష్కరించాలన్నారు.ద

రఘునాథపాలెం మండలం శివాయిగూడెం కాలనీలోని పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. 2012లో 3 వేల మందికి అక్కడ పట్టాలు ఇచ్చారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాటి పట్టాలను రద్దుచేయాలని చూడగా ఆందోళనలు చేశామన్నారు. ఇల్లు కట్టని వారి పట్టాలు రద్దు చేస్తామని అధికారులు చెబుతున్నారని, ఇంకా 900 మంది ఇల్లు కట్టుకోలేదని అన్నారు. వీరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**– వారబంధిని రద్దు చేయాలి**

నీటి సరఫరా లేక సాగర్ ఆయకట్టు ఎండిపోతోందని, వెంటనే వారబందీపద్ధతిని రద్దు చేయాలని నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గోదావరి జలాలు ఎన్ఎస్‌పికి రావడంతో వైరా నుండి సత్తుపల్లి ప్రాంతానికి ఇబ్బంది లేదని, బిబిసి కెనాల్ కింద పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. వెంటనే వారబందీ పద్ధతిని రద్దు చేసి నిరంతరం నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పల్లెల్లో పాలన అస్తవ్యస్థంగా ఉందని, వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎ%శీ% రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర..



### కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 10 (అక్షరంన్యూస్)**
రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి బీజేపీ, బీఆర్ఎస్ లు కుట్రలు పన్నుతున్నాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. కొనిజర్ల మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది రానున్న మరో ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు భర్తీచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం తర్వాత బీజేపీ నేతల మాటలు హాస్యాస్పదమన్నారు. ప్రజల కోసం బీజేపీ ఎప్పుడు పోరాటం చేయదన్నారు. భవిష్యత్లో కాంగ్రెస్ సిద్ధాంతపరమైన పోటీచేసి బీజేపీ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. బీజేపీ అంటే భారతీయ జగడాల పార్టీగా మారిందని విమర్శించారు.

## కేంద్ర ప్రభుత్వ ఆస్తుల పరి రక్షణలో సిఐఎస్ఎఫ్ కీలకపాత్ర

### ........ ఎన్టీపీసీ ఈ డి చందన్ కుమార్



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
దేశ భద్రతతో పాటు ప్రభుత్వ రంగ సంస్థకు చెందిన కీలక ఆస్తుల రక్షణలో సిఐఎస్ఎఫ్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ) జవాన్లు కీలకపాత్ర నిర్వహిస్తున్నారని రామగుండం ఎన్టిపిసి ఈడి చందన కుమార్ సమంత అన్నారు. సిఐఎస్ఎఫ్ 56వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సోమవారం ఎన్టిపిసి సిఐఎస్ఎఫ్ కాంప్లెక్స్ లో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. సిఐఎస్ఎఫ్ జవాన్లు కవాతు నిర్వహించారు. వారి నుంచి గౌరవ వందనం సకరించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ ఈ డి చందన కుమార్ సమంత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్ టి పి సి లాంటి భారీ విద్యుత్ థర్మల్ ప్రాజెక్టులకు సిఐఎస్ఎఫ్ నిరంతరం భద్రత చేపడుతూ ఆస్తులు రక్షణతో పాటు ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతుందని అన్నారు. దేశ భద్రతలో సిఐఎస్ఎఫ్ జవాన్లది కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు ఇసుతోపాటు విమానాశ్రయాలు మెట్రో వర్క్స్ స్టీల్ ప్లాంట్ పార్లమెంట్ తో పాటు అనేక భారీ పరిశ్రమలకు భద్రత కొనసాగిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐఎస్ఎఫ్ కమాండెంట్ కుమార్ మాట్లాడుతూ 10 మార్చ్ 1969 లో ఆవిర్భవించిన సిఐఎస్ఎఫ్ మొదట 2800 సిబ్బందితో ఉండగా నేటికీ అనేక ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు దేశవ్యాప్తంగా గల కేంద్ర ప్రభుత్వ కు చెందిన ముఖ్య ఆస్తులకు 1 లక్ష88 వేల సిఐఎస్ఎఫ్ సిబ్బందితో నిరంతరం భద్రతను కొనసాగిస్తుందని అన్నారు ఎన్ టి పి సి రామగుండం ప్రాజెక్టులో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను కొనసాగిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఆంజనేయరాజు ఓ వి కె శాస్త్రి తో పాటు ఎన్టిపిసి ఈడి చందన్ కుమార్ సమంత, హెచ్ఆర్ ఏటీఎం బీజోయ్ సెక్టార్, నియర్ కౌన్సిల్ మెంబర్ పి విశ్వనాథ్ శర్మ, నియర్ జాయింట్ సెక్రెటరీ అభిషేక్ కట్ వారి, ఇంటెక్ ప్రెసిడెంట్ వి కృష్ణయ్య, మాజీ కార్పొరేటర్ కొల్లిపాక సుజాత, ఐ ఎన్ టి సి నాయకులు రాజేశ్వరరావు, బిఎమ్ఎస్ సాగర్ రాజు, మరియు ఎన్టిపిసి అధికారులు ఉద్యోగులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

## లక్ష్మీప్రియ మృతి పట్ల సిపిఎం సంతాపం...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)**
ప్రముఖ న్యాయవాది జే పాపారావు సతీమణి మరియు మాజీ కౌన్సిలర్ సిపిఎం నాయకులైన కూతురు వీరారావు గారి కుమార్తె జాబిశెట్టి లక్ష్మీ ప్రియ (60) అనారోగ్యంతో మరణించారు. పాపారావు నివాసంలో లక్ష్మి ప్రియ మృతదేహానికి నివాళులు అర్పించారు. లెఫ్ట్ పార్టీలు, వామపక్ష ఉద్యమాలకు లక్ష్మి ప్రియ అండగా నిలిచారు అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోసిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, నాయకులు జబ్బర్, మీరా సాహిబ్, నాగులు మీరా ,ఎఎస్ కూమార్, మోటమర్రి జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ పై అవగాహన



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)**
ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఫ్రీ ఫైనల్ ఎగ్జామినేషన్స్ లో ఓఎంఆర్ షీట్ పై అవగాహన కల్పించే నిమిత్తం ఇంగ్లీషు గణితం పరీక్షలకు ఓఎంఆర్ షీట్ ని ఇవ్వడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈరోజు ఇంగ్లీష్ పరీక్ష సందర్భంగా ఓఎంఆర్ షీట్లు పై ఏమి రాయాలి, ఏమి రాయకూడదు వివరించారు. పార్ట్ ఏ లో విద్యార్థుల సమాచారం ఉందని అవి సరిగా ఉన్నవో లేవో చూసుకోవాలని, రూమ్ నెంబరు , ఆన్సర్ షీట్ బుక్ లెట్ నెంబర్లు వేయాలని మరియు విద్యార్థి సిగ్నేచర్ చేయాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్ ను అడ్డంగా కానీ నిలువుగా గాని మడవకూడదు అని తెలిపారు. ఈ సంవత్సరం విద్యార్థులకు 24 పేజీల ఆన్సర్ బుక్లెట్ ఇవ్వబడుతుందని, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం 12 పేజీల ఆన్సర్ బుక్ లెట్ ఇవ్వబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవరావు, శ్రీధర్ ,పుల్లయ్య ,శంకర్రావు ,చంద్ర ప్రకాష్ ,వర్జినియా , హత్తి రామ్, శ్రీరామ్మూర్తి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్ణ రోడ్ల నిర్మాణంతో పలు ఇబ్బందులు..

### తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన బిజేపి నాయకులు.



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10/ తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల పరిధిలోని పలు గ్రామాలలో నిర్మిస్తున్న రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని బిజేపి మండల అధ్యక్షులు చల్లా నాగులు మండల నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. సోమవారం తల్లాడ తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే లో భాగంగా తల్లాడ మండల పరిధిలోని ముద్దనూరు గ్రామం నుంచి రంగాపురం వెళ్లే రోడ్డు ఎన్నో నెలల నుంచి నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలివేశారు. దానికి సంబంధించి ఎటువంటి పనులు జరగక అసంపూర్ణ రోడ్డు నిర్మాణంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పాలవుతున్నారు. దుమ్ము ధూళితో నిర్మాణం చేపట్టిన కంకర కూడా నాసిరకంగా తయారై ప్రయాణికులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంబంధిత కాంట్రాక్టర్ల తో రోడ్ల నిర్మాణం త్వరగా చేపట్టి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగీతం సాయిచంద్, వేము అశోక్,

# రమజాన్ మాసం.. వరాల వసంతం..

## ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్) రమజాన్ మహామాసం వరాలు కురిపించే మాసమని, ఈ నెలలో ప్రతి ఒక్కరూ.. ఎంత వీలైతే అంత సమయం ఖురాన్ తో గడపాలని, ధాన ధర్మాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ అన్నారు. నగర శివారు గొల్లగూడెంలోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో ఖత్మే ఖురాన్ వేడుక ఘనంగా జరిగింది. తరావీహ్ నమాజ్ లో కేవలం తొమ్మిది రోజుల్లోనే ఖురాన్ పఠనం పూర్తి చేసిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఖత్మే ఖురాన్ సందర్భంగా దువా చేయడానికి ముందు జరిగిన ఆధ్యాత్మిక సభలో ముఫ్తీ రవూఫ్ ఖాన్ ప్రధాన ఉపన్యాసం చేశారు. మనిషి తన జీవితంలో చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం పొంది.. అల్లాహ్ చూపిన మార్గానికి దగ్గరయ్యేందుకు రమజాన్ కు మించిన మాసం మరొకటి లేదన్నారు. ఈ నెలలో ఒక సత్కార్యం చేస్తే.. ఏడు రెట్ల పుణ్యం లభిస్తుందని ఆయన చెప్పారు. అందుకే ఈ మాసాన్ని ప్రతి ఒక్కరూ సత్కార్యాలతో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మనిషి ఎప్పటికీ అల్లాహ్ పై విశ్వాసం కోల్పోవద్దని, ఆయనను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఏది అడిగితే అది పొందవచ్చని అన్నారు. ఖురాన్ పఠనం మాత్రమే పూర్తయిందని.. తరావీహ్ నమాజ్ ప్రతి ఒక్కరూ రమజాన్ నెలంతా కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ నమాజ్ లో ఖురాన్ వినడం ప్రతి ఒక్కరికీ.. విధిగా నిర్ణయించబడిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ రమజాన్ ప్రాధాన్యత ను గుర్తించి మెసులుకోవాలని ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ సూచించారు. అంతకు ముందు మదర్సాలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కు నగరంలోని పలు ప్రాంతాల ముస్లింలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో అఫ్జల్ హసన్, సయ్యద్ ఇస్మాయిల్, యాకుబ్ పాష, ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# టీమ్ ఇండియా విజయపరంపర..

## రోహిత్ సేనకు బీపీ నాయక్ అభినందన.




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 10 (అక్షరంన్యూస్)**
ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో న్యూజిలాండ్ పై అద్భుతమైన విజయం సాధించిన టీం ఇండియాకు కాంగ్రెస్ యువనేత బిపి నాయక్ అభినందనలు తెలియజేసి 140 కోట్ల మందికి హెూలీ పండుగ ముందే వచ్చింది అని అన్నారు. రోహిత్ శర్మ మరియు విరాట్ కోహ్లీల అద్భుతమైన ప్రదర్శనకు ప్రత్యేక అభినందనలు. లెజెండ్స్! ఎప్పటికీ లెజెండ్స్ అని కితాబు ఇచ్చారు. న్యూజిలాండ్ గొప్ప పోరాటం ప్రదర్శించింది. గొప్ప క్రికెట్ ఆడింది అని ప్రశంసించారు.

# బీసీ సాధికారిత సంఘం బలోపేతానికై కమిటీల ఏర్పాటు

## –కార్యాలయం ప్రారంభించిన పొలాస నరేందర్

**రాజన్న సిరిసిల్ల/జిల్లా స్టాపర్/ మార్చ్ 10 (అక్షరం న్యూస్):** బీసీ సాధికారిత సంఘం పక్షాన సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ సంఘ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల బాలయ్య అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి సిరిసిల్ల పట్టణ ప్రధాన కమిటీ, యువత కమిటీ, మహిళా కమిటీలను ప్రకటించి వారికి నియామక పత్రాలను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అందజేశారు. సమావేశాం కంటే ముందుగా సంఘం కార్యాలయాన్ని నరేందర్ ప్రారంభించారు, నూతన కమిటీలను ఉద్దేశించి పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతం కొరకు సంఘ కమిటీలు పారదర్శకంగా పటిష్టవంతంగా పనిచేయాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య మాట్లాడుతూ బీసీలు జనాభా ప్రాతిపదిక పైన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని అందుకు సరిపడా నిధులను బడ్జెట్లో కేటాయించాలని ముఖ్యంగా బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యా పరంగా ఉద్యోగ పరంగా ఎదుగుదల చెందుటకు ప్రభుత్వాలు కృషి చేయాలని బాలయ్య కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీసీల జనాభా ప్రకారంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని గత ఎన్నికలలో బీసీలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా యువత అధ్యక్ష కార్యదర్శులు అంకారపు మహేష్, గుజ్జె శివరామ్ లు మాట్లాడుతూ నిరుద్యోగ బిసి యువతకు ఉద్యోగాలు ఇతర ఉపాధి అవకాశాలు విద్యలో పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ వంటి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా సంక్షేమం కొరకు బీసీ జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలని అన్ని రంగాలలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గుజ్జె తార ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశం, పత్తిపాక పద్మ, ఆడెపు చంద్రకళ మరియు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా నాయకులు గోశిక శ్రీనివాస్, బీసీ నేత కందుకూరి రామ గౌడ్ నూతనంగా ఎన్నిక కాబడ్డ పట్టణ



గౌరవాధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గుజ్జెశివరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కని రవి, యువత కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వేణుగోపాల్, వెల్దండి సాయి కృష్ణ మహిళా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు వంకాయల కావ్య, కొత్వాల్ ప్రమీల , ఉపాధ్యక్షులుగా చింతకుంట పద్మ కమిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నియంతృత్వంపై పోరు..



## జర్నలిస్టుల ఐక్యత చాటుతాం.. ఇండ్ల స్థలాల సాధనకు ఉద్యమం.. టీడబ్ల్యూజేఎఫ్ లో భారీగా చేరికలు.. సభ్యత్వ నమోదుకు భారీ స్పందన .. ఖమ్మంలో జర్నలిస్టుల బైక్ ర్యాలీ.. అంబేద్కర్ కు నివాళి..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)**
ఖమ్మంలో జర్నలిస్టులు కదం తొక్కారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు సభకు విశేష స్పందన లభించింది. దాదాపు 300కు పైగా జర్నలిస్టులు తరలివచ్చి సభ్యత్వాలు నమోదు చేయించుకున్నారు. వివిధ జర్నలిస్టు యూనియన్ ల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ లో పెద్ద సంఖ్యలో పాత్రికేయులు చేరారు. దీనికి ముందు ఖమ్మంలోని కాల్వొడ్డు జూబ్లీ క్లబ్ నుంచి రోటరీ నగర్ లోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జూబ్లీ క్లబ్ వద్ద ఈ ర్యాలీని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి పాత బస్టాండ్ సెంటర్ మీదుగా జడ్పీ సెంటర్ కు ర్యాలీ చేరుకుంది. అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు నివాళి అర్పించారు. తిరిగి ప్రారంభమైన మోటార్ బైక్ ర్యాలీ ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా రోటరీ నగర్ లోని సభాస్థలికి చేరుకుంది. సభ ప్రారంభానికి ముందు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో మృతి చెందిన జర్నలిస్టులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పల్ల కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాజశేఖర్, పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కోశాధికారి ఆర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, టీడబ్ల్యూజేఎఫ్ లో నూతనంగా చేరిన సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, ఎగినాటి మాధవరావు, మానుకొండ రవి కిరణ్, కొత్త యాకేష్, కూరాకుల



గోపీ, జానీపాష, తాళ్ళూరి రమేష్, పెంద్ర అంజయ్య, రాంపుడి నాగేశ్వరరావు, కొమెర వెంకటేశ్వర్లు, మధుశ్రీ, సంజీవరావు, సుభానీ, మాధవరావు, అయ్యప్ప తదితరులు ప్రసంగించారు. మొత్తం 196 మందికి పైగా జర్నలిస్టులు తొలిరోజు సభ్యత్వం తీసుకున్నారు. మొత్తం 285 మంది జర్నలిస్టులు సభకు హాజరయ్యారైనట్లు పేర్లు నమోదు చేసుకున్నారు.

**నియంతృత్వంపై పోరు : బసవ పున్నయ్య**
ఓ రెండు జర్నలిస్ట్ యూనియన్లు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారికి వత్తాసు కొడుతూ.. జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య ఆరోపించారు. నాయకులుగా లబ్ధి పొందుతూ.. జర్నలిస్టుల సమస్యలపై స్పందించకుండా... నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే టీడబ్ల్యూజేఎఫ్ ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కొందరు నాటి, నేటి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలను గాలికి వదిలి ప్రభుత్వాల వద్ద సైంధవుల పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. యూనియన్ నిర్మాణపరమైన అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇంత భారీగా తరలివచ్చి సభ్యులుగా చేరిన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాం: మామిడి సోమయ్య**
జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హామీ ఇచ్చారు. నియంత పోకడలను వ్యతిరేకిస్తూ 2006లో ఫెడరేషన్ ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు టీడబ్ల్యూజేఎఫ్ చేస్తున్న పోరాటాలను జర్నలిస్టులు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ప్రతి సమస్యపై నికరంగా పోరాడేది ఒక్క టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అన్నారు. ఖమ్మంలో ఇంత భారీ సంఖ్యలో జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరటం హర్షనీయమని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో ఖమ్మం జర్నలిస్టులను మభ్య పెట్టే రీతిలో కొందరు వ్యవహరించారని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ ఆరోపించారు. వాస్తవాలను జర్నలిస్టులకు వివరించి వారిలో చైతన్యం తీసుకొచ్చేలా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవహరించిందని పేర్కొన్నారు. వందల సంఖ్యలో సభ్యత్వం తీసుకొని టీడబ్ల్యూజేఎఫ్ ను బలోపేతం చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకూ యూనియన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**రియల్ ఫైటర్స్ : ఎస్డీ ఖదీర్, దువ్వా సాగర్**
జర్నలిస్టుల సమస్యలపై నికరంగా పోరాడే రియల్ ఫైటర్స్ టీడబ్ల్యూజేఎఫ్ లో చేరేందుకు ముందుకు రావడం గర్వకారణం అని నూతనంగా యూనియన్ లో చేరిన సయ్యద్ ఖదీర్ , దువ్వా సాగర్ వ్యాఖ్యానించారు. ప్రశ్నించే తత్వం ఉన్న జర్నలిస్టులను కొన్ని యూనియన్లు తట్టుకోలేని స్థితిలో ఉన్నాయని అన్నారు. వృద్ధ జంబూకాలున్న ఆ రెండు యూనియన్ ల నేతలు జర్నలిస్టుల ప్రయోజనాల కన్నా సుప్రయోజనాలకే విలువనిస్తున్నారని వ్యాఖ్యానించారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా.. ఏ సమయంలోనైనా ఫోన్ చేస్తే ఇట్టే వచ్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకత్వం టీడబ్ల్యూజేఎఫ్ చేరే జర్నలిస్టులకు కండువాలు కప్పి స్వాగతించారు. రాష్ట్ర నాయకులకు జిల్లా కమిటీతో పాటు నూతన సభ్యులు శాలువాలు కప్పి పూల మొక్కల ఇచ్చి సన్మానించారు. నాయకులంతా ఐక్యతను చాటుతూ చేయి చేయి కలిపి సమిష్టి అభివాదం చేశారు. సభ ప్రారంభానికి ముందు యూనియన్ కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు అతిథులను వేదిక మీదకు ఆహ్వానించారు. చివరిలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ వందన సమర్పణ గావించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాగుల్ మీర, విష్ణు, శ్రీధర్, రామకృష్ణ నాయక్, నాగమణి, రామచంద్రమూర్తి, పాష, అర్షద్, ఉపేందర్, ఫయాజ్, శరత్, సతీష్, రిషి, మూర్తి, నర్సింహారావు, పత్తి శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## 60వసారి రక్తదానం చేసిన కిరణ్

- కిరణ్ సేవలు ఆదర్శనీయం
- కామారెడ్డి రెడ్ క్రాస్ అధ్యక్షుడు రాజన్న



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి10/అక్షరం న్యూస్: ఆపదలో ఉన్న 60 మంది ప్రాణాలను కాపాడిన కిరణ్ ని యువత ఆ దర్శంగా తీసుకొని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కామారెడ్డి రెడ్ క్రాస్ అధ్యక్షుడు రాజన్న తెలిపారు సోమవారం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో అ త్యవసర పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న నర్సింగ్ రావు అనే పేషంట్ కు ఓ-వి‌ఈ బ్లడ్ అవసరంఉండగాఅతనికుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ జిల్లాఅధ్యక్షుడు రాజన్నను సంప్ర దించారు ఆయన వెంటనే ఈ విషయాన్ని కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు కిరణ్ కు తెలిపారు విషయం తెలుసుకున్న ఆయ న వెంటనే అదే బ్లడ్ గ్రూప్ కు చెందిన 24 సార్లురక్తదానంచేసిన రాజుఅనే వ్యక్తిని వెం ట తీసుకొని హైదరాబాదులోని యశోద ఆ సుపత్రికి వెళ్లి ఇద్దరు కలిసి చెరో యూనిట్ రక్తాన్నిపేషెంట్ కుఅందజేశారువెంటనే స్పం దించిఆపదలోఆదుకున్నఇద్దరురక్తదాతల నుకామారెడ్డి రెడ్ క్రాస్ అధ్యక్షుడు రాజన్న కార్యదర్శి రఘుకుమార్అభినందించారు

## సభ్యత్వ నమోదు లేబర్ ఫామ్ లా అందజేత



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్10/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని బిక్కనూర్ గ్రామంలో సోమవారం భవన నిర్మాణ సంఘం కార్మికులకు సభ్యత్వ న మోదు లేబర్ ఫారాలను ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు మార్లు సాయిబాబా అందజేశా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన కార్మికులుప్రతిఒక్కరూ సభ్యత్వం కలిగి ఉండాలని సూచించారు కాంగ్రెస్ ప్ర భుత్వం నిజమైన కార్మికులను గుర్తించి వా రికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లనుమంజూరు చేయాలనిడిమాండ్ చేశారుఈ కార్యక్రమం లో మ్యాథరి ఆంధ్రయ్య మ్యాథరి జయరా జ్ మద్దెల ప్రకాష్ బోయిని సాయిలు చెరిప ల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు

## రాములవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ మరియు గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 10/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ మరియు గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు రామాలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట పుల్లయ్య మరియు టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ భాషా వారి కార్యవర్గం మరికొంతమంది ఉద్యోగస్తులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగస్తులు అందరూ కూడా ఐక్యమత్యంతో ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అని తెలుపుతూ, టిఎన్జీవోస్, టీజీవోస్ మరియు ఆలయ ఉద్యోగస్తులకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ తదితర శాఖ ఉద్యోగస్తులు కూడా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రా ణించినప్పుడే అభివృద్ధి సాధ్యం

**జిల్లా కలెక్టర్: ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 10/అక్షరం న్యూస్: సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కా ర్యాలయంలోని సమావేశ మందిరంలో టీ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు న రాల వెంకటరెడ్డి అధ్యక్షతన సోమవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ మహిళలు పురుషులతో పోటీ పడాలని సూచించారువిద్యతోపాటు క్రీడ లుసాంస్కృతిక రంగాల్లోఅభివృద్ధిని సాధిం చాలని ఆకాంక్షించారు అనంతరంజిల్లా రె వెన్యూ అదనపుకలెక్టర్ విక్టర్మాట్లాడుతూ మహిళలకుతగిన గౌరవం ఇవ్వాలని తెలి పారుజిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూప్రభుత్వం ఉ ద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేస్తుందని గుర్తు చేశారు రాజకీయాల్లో పు రుషులతో సమానంగా పోటీలో ఉండాలని కోరారు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరా ల వెంకటరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలుటీఎన్జీవోస్ ఆ ధ్వర్యంలో జరుపుకునేందుకు అవకాశం ఇ చ్చినందుకు జిల్లా అధికారులకు ఆయనధ న్యవాదాలు తెలిపారుఉత్తమ సేవలందిం చిన మహిళలకు శాలువాలతో సన్మానిం చారుఈకార్యక్రమంలో జిల్లాకార్యదర్శి ము ల్క నాగరాజు జిల్లా సహాధ్యక్షుడు చక్రధర్ కోశాధికారి దేవరాజు మహిళ ఉపాధ్యక్షు రాలు రాజ్యలక్ష్మి ఉపాధ్యక్షుడ సాయిలు శ్రావణ్ లక్ష్మణ్ రాజేశ్వర్ ఆర్గనైజింగ్ సెక్రట రీ సంతోష్ కుమార్ పబ్లిసిటీ సెక్రటరీ రాజ్ కుమార్ సంయుక్త కార్యదర్శి అబ్దుల్ ఖదీర్ రాజమణి శ్రీకాంత్ దత్తు సాయినాథ్ శ్రీనివా సరెడ్డి కార్యదర్శి సృజన్ ఎల్లారెడ్డి అధ్యక్షు డ మహిపాల్ కార్యదర్శి చరణ్ దోమకొండ అధ్యక్షుడు సంతోష్ కార్యదర్శి రమేష్ బా న్సువాడ అధ్యక్షుడ శ్రీనివాస్ వివిధ తాలూ కాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## అర్హులు అయిన కొండరెడ్లకు ఇందిరమ్మ ఇళ్లు బేషరతగా మంజూరు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 10/ అక్షరం న్యూస్ : ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆధ్వర్యంలో జిల్లలో నివశిస్తున్న అర్హులు అయిన కొండరెడ్లకు ఇందిరమ్మ ఇళ్లు బేషరతగా మంజూరు చేయలని మరియు కొండరెడ్లు సాగు భూములకు సాగు నీరు అందించాలని కొడుతూ భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజక్ట్ అధికారికి బి రాహుల్ కివినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ప్రాజక్ట్ అధికారికి హామీ ఇస్తూ కొండరెడ్లకు తప్పకుండ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని , సాగు భూములకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ మాట్లడుతూ ... తెలంగాణ రాష్ట్రంలో ప్రిమిటివ్ ట్రిబుల్ గ్రూప్ గా ఉన్న కొండరెడ్ల సమస్యలు పరిష్కరించటంలో అన్ని ప్రభుత్వాలు పుర్తిగా విఫలం అయ్యాయి అన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో కొండరెడ్ల మౌళిక సమస్యలు పరిష్కరించటానికి ప్రణాలిక రూపిందించాలని డిమండ్ చేసారు . లేని పక్షంలో ఆదివాసి కొండరెడ్ల సంఘం దశలవారీ ఉద్యమాలు చూస్తామని అన్నారు . ఈ కార్యక్రంలో యాట్ల మహేష్ రెడ్డి , ఉమ్మలా బాబురెడ్డి , చిప్పల వెంకన్న బాబురెడ్డి , యాట్ల రమేష్ రెడ్డి , బొల్లు సీతమ్మ , చిప్పల యశోద , శ్రీనివాస రెడ్డి , సోమిరెడ్డి , ప్రసాద రెడ్డి , రాములమ్మ , చెల్లమ్మ , వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల కరపత్రాలను ఆవిష్కరించిన ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 10/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల కరపత్రాలను భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , మరియు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ ఆవిష్కరించారు. గిరిజన మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గా కాకతీయ విశ్వవిద్యాలయం స్థాయిలోనే కాదు తెలంగాణ రాష్ట్రం లోనే భద్రాచలం మన్యం ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుని సాధిస్తున్న కళాశాల అని పి.జి విద్యని కూడా అందిస్తున్నదని కొనియాడారు. నిరంతరం కళాశాల విద్యాశాఖ పర్యవేక్షణలో ఉన్న ఈ కళాశాలలో ఇంటర్మీడియట్ అయిపోయిన విద్యార్థులు ఈ కళాశాలలో చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## సమాజ సేవకుడికి ఆత్మీయ పురస్కారం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 10/ అక్షరం న్యూస్ : పట్టణంలోని జెడి ఫౌండేషన్ లో మెంబర్ గా మరియు గ్రీన్ భద్రాద్రి లో పి ఆర్ ఓగా సేవలందిస్తూ కరోనా టైంలో జెడి ఫౌండేషన్ తరపున యాచకులకు ఉదయం సాయంత్రం భోజనం సర్వీస్ చేశాడు. మరియు రోడ్డు పక్కన గాని భద్రాచలం చుట్టుపక్కల గాని ఎవరైనా యాచకులు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని ఆయనకు తెలపగానే హుటా హుటిన వెళ్లి వారికి కావలసిన సహాయం అందజేస్తాడు. మరియు ఎంతోమందిని కూనవరం రోడ్డులో ఉన్నటువంటి సరోజిని వృద్ధాశ్రమంలో చేర్పించినాడు. కరోనా టైంలో జెడి ఫౌండేషన్ తరపున చాలామందికి కరోనా వచ్చి తగ్గిపోయిన తర్వాత వారికి శ్వాస అందని పక్షంలో జెడి ఫౌండేషన్ వారి కాన్సన్ట్రేషన్ అందజేసే ఎంతోమందికి ఆదర్శంగా నిలిచినాడు. కొంతమంది చనిపోయిన వ్యక్తులు వారికి కనీసం దహన సంస్కారాలు కూడా డబ్బులు లేవని తెలిసినప్పుడు భద్రాచలంలో ఉన్న కొంతమంది ప్రముఖుల దగ్గర నుంచి డబ్బులు ఇప్పించినాడు. ఇలా ఎంతోమందికి సేవ చేస్తున్నందున రాత్రి భద్రాచలంలో ఉన్నటువంటి శ్రీ నృసింహ సేవా వాహిని వారి ఆలయంలో ఈయన సేవలు గుర్తించిన ఎల్. సి. ఈ. ఎఫ్. ఫౌండేషన్ ఒంగోలు వారు జాతీయ సేవా రత్న పురస్కారం అందజేసినారు. యొక్క అవార్డు తీసుకున్న నాగరాజు నా సేవలు గుర్తించి ఒంగోలు వారు నాకు జాతీయ సేవా రత్న ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ యొక్క అవార్డు రావడానికి జెడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జెడి లక్ష్మీనారాయణ, కంభంపాటి సురేష్, మురళీమోహన్ కుమార్, అంబికా మొబైల్ సురేష్ మరియు వారి టీం కి కృతజ్ఞతలు తెలిపినాడు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/మార్చ్10/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డిమండల కేంద్రంలో ని మల్లయ్య పల్లి గ్రామంలో పైలట్ ప్రాజె క్టులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా నికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కు రుమ సాయిబాబా సోమవారం భూమి పూ జ చేసి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మఇండ్లనిర్మా ణానికి శ్రీకారం చుట్టిందని అన్నారు ప్రతి ఒ క్కరికి స్థానికఎమ్మెల్యే మదన్మోహన్ నాయ కత్వంలోఇందిరమ్మఇండ్లనుప్రభుత్వం మం జూరు చేస్తుందని తెలిపారు ఇందిరమ్మఇం డ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అ వసరం లేదని విడతలవారీగా అర్హులైన ప్ర తి ఒక్కరికి ఇండ్లు మంజూరుఅవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపా టు గోపికృష్ణ శంకర్ వెంకన్న సెక్రటరీ రాజ య్య హౌసింగ్ ఏ ఈ అశోక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిక్షిప్త చిట్ ఫండ్ డైరెక్టర్లు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు:టూ టౌన్ ఇన్స్పెక్టర్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)

గత కొంతకాలంగా నగరంలోని ప్రవేటు చిట్స్ నిర్వహిస్తు రెండు కోట్లకు పైగా మోసం చేసి చిట్టి బాధితుల నుండి తప్పించుకొని తిరుగుతున్న చిట్ ఫండ్ డైరెక్టర్లు సంగిశెట్టి కరుణాకర్, మూల ఉమామహేశ్వర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. సుమారు 42 మంది చిట్టి బాధితులకు ఇవ్వవలసిన 2 కోట్ల 17 లక్షల రూపాయలు ఇవ్వకుండా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకొని తిరుగుతున్నారని, ఇటీవల మరిపెడ బంగ్లా కు చెందిన భూక్య శ్రీనివాస్ అనే బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వీడియోస్ కాలనీలో ఉన్న వీరిద్దరిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. కేసు దర్యాప్తులో వుందని అన్నారు.

## హిందూ వీరుడు శంబాజీ ఛావా చిత్రం దేశ హిందూ ఔన్నత్యాన్ని చాటి చెప్పడు. పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా .పగడాల కాళీ ప్రసాద్ రావు

హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్ : హిందూ సామ్రాజ్యా ఔన్నత్యాన్ని చాటిచెప్పిన శంబాజీ జీవిత చరిత్ర ఆధారంగా నిర్మితమైన చావా సినిమాను హిందువులందరూ చూడాలని కాళీ ప్రసాద్ రావు కోరారు. సోమవారం పరకాల పట్టణంలోని స్థానిక కాకతీయ థియేటర్లో చావా సినిమాను బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలోబిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రేక్షకులతో కలిసి వీక్షించిన పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా ఛావా సినిమాను దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించారు. ఛావా సినిమా ద్వారా శంభాజీ జీవిత కథను ప్రేక్షకుల హృదయాలకు అత్తుకునేలా చూపించారని, మరాఠా సామ్రాజ్యాన్ని పాలించిన రెండో పాలకుడి పాత్రలో



విక్కీ కౌశల్ అద్భుతంగా నటించగా,ఆయన భార్య ఏసుబాయి పాత్రలో రష్మిక మందన్నా ఆకట్టుకుంటున్నారు. పాఠ్యపుస్తకాల్లో అక్బర్ గురించి, ఔరంగజేబు గురించి చదువుకున్నాం కానీ శంభాజీ మహారాజ్ గురించి ఎక్కడా చెప్పలేదన్నారు. ఛావా సినిమా చూశాక ఇంత గొప్ప చక్రవర్తి గురించి పిల్లలకు ఎందుకు నేర్పించడంలేదని అనిపించిందని అన్నారు. ఈ చిత్రంలో ధైర్యం, నిస్వార్థం, తన పనిపై అంకితభావంతో ఎన్నో విషయాలు కలిసిన గొప్ప కథ అని కొనియాడారు. కానీ అక్బర్ గొప్ప నాయకుడు అని, న్యాయంగా పాలించిన చక్రవర్తి అని నేర్పించారని అన్నారు. మన హిందూ సామ్రాజ స్థాపనకు కృషి చేసిన గొప్ప మహనీయుల సినిమా తీసిన సినిమా యజమాన్యానికి వీక్షించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ ఆర్పీ జయంత్ లాల్ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, భూత అధ్యక్షులు, మహిళా నాయకురాల్లు, బిజెపి కార్యకర్తలు, మరియు స్వర్ణకార మిత్రులు రావుల కొలను ప్రసాద్, కందుకూరు శ్రీధర్, అమర్నాథ్, సూర్య ప్రకాష్, సిద్ధూ, సదానందం, ఓం శంకర్, రమేష్, వెంకన్న, బాబాతదితరులు పాలుగోన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలి

- మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు.
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిపిఐఎం బృందం.

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 10/ అక్షరం న్యూస్ : నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు. సోమవారం మీడియం బాబురావు నేతృత్వంలో సిపిఐఎం బృందం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయం పై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపరెంటెంట్ ముదిగొండ రామకృష్ణాతో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన ఎక్యుమెంట్స్ సిబ్బంది కొరత తదితరు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ మీడియం బాబురావు మాట్లాడుతూ భద్రాచలం ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల అంతర్రాష్ట్ర ఆసుపత్రిగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్ ,తెలంగాణ, రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్యంగా గిరిజన ప్రాంతమైనందున ఎక్కువ మంది గిరిజనులు పేదలు బలహీన వర్గాలకు సంబంధించిన వారు ఈ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. గతంలో ఈ హాస్పటల్ కేవలం 30 పడకలతో నిర్మించి ఉండగా ఆనాడు ఎమ్మెల్యేగా పనిచేసినటువంటి కుంజా బుజ్జి దానిని వంద పడకల ఆసుపత్రిగా రూపొందించారని ఆ తరువాత తాను ఎంపీగా పనిచేసిన కాలంలో తన నిధులతో ఐసీయూ బ్లాక్ నీ ఏర్పాటు చేయటం జరిగినదని 20 14 తర్వాత ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి సున్నం రాజయ్య పట్టుబట్టి 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయించడం జరిగినదని గుర్తు చేశారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ అంటే రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు గలదని అనేక అవార్డులు రివార్డులు తెచ్చుకుని మంచి పేరు ప్రతిష్టలు పొందిన ఈ హాస్పటల్లో నేడు ఉన్న పరిస్థితులు చూస్తే దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



ముఖ్యంగా ఆసుపత్రిలో ఉండవలసిన డాక్టర్లు 37 మందికి గాను కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారని సివిల్ సర్జన్లు అలాగే సర్జన్స్ 9 మంది గాను ముగ్గురే ఉన్నారని అలాగే ఇతర సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేదని స్టాఫ్ నర్సులతోపాటు భాగాల్లో పనిచేసే స్టాఫ్ లేకపోవటం వల్ల అనేకమైనటువంటి పరికరాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని అన్నారు. ఈ హాస్పిటల్ కి ప్రతిరోజు 500 మంది తగ్గకుండా ఓపి రోగులు వస్తుంటారని అలాగే నెలకు 1500 నుంచి 1600 మంది ఇన్ పేషెంట్లుగా ఉంటున్నారని పదిమంది ఐసీయూలో ఉండే అవకాశం ,ఎన్ఆర్సి సెంటర్, ఇతర ఎక్రే ల్యాబ్లు, అనేకమైనటువంటి సదుపాయాలు ఉన్నప్పటికీ తగిన శానిటరీ సిబ్బంది గాని పేషెంట్ కేర్ సిబ్బంది గానీ ఇతర విభాగాల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్ గాని లేకపోవడం వలన కేవలం ఓపి కి మాత్రమే పరిమితం అవుతున్నదని తెలిపారు. సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేకమంది ఇతర ప్రాంతాల ఆసుపత్రికి , ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళటం జరుగుతున్నదని కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తెల్ల%శీ% వెంకటరావు ఎంపీ బలరాం నాయక్ ఈ ఆసుపత్రి పై దృష్టి పెట్టి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. హాస్పిటల్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు తెలంగాణ వైద్య విధాన పరిషత్ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ దృష్టికి లేఖలు రాసి అనంతరం వారిని స్వయంగా కలిసి ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మీడియం బాబురావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు, పి సంతోష్ ,పట్టణ కమిటీ సభ్యులు, ధనకొండ రాఘవయ్య భూ పేందర్, మరియు రవి తదితరులు పాల్గొన్నారు.

# విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రెవెన్యూ శాఖపై అత్యధిక దృష్టి ఉంటుంది..
- భూ చట్టాలపై పూర్తిగా అవగాహన ఉండాలి..

**ప్రజలకు సేవా దృక్పథంతో మన విధులు నిర్వహించాలి..**

- టిటిడిసిలో రెవిన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)

విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. లో రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సర్వీస్ అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మనం ప్రతిరోజు చేయాల్సిన విధులు, బాధ్యతలను పక్కాగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రెవెన్యూ శాఖలో నిష్ణాతులైన ట్రైయినర్లు అందించే రెండు రోజుల పాటు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.

ప్రజలకు సేవలు అందించే సమయంలో మనం చేయాల్సిన ప్రతి పనికి ఖచ్చితమైన రూల్ పొజిషన్ ఫాలో కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు, వివిధ పనుల కోసం జారీ చేసే మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన విధి నిర్వహణతో ప్రజలకు ఏ విధంగా సహాయం అందిస్తామనే ధోరణిలో మన ఆలోచనలు ఉండాలని, ప్రజలతో మమేకం అవుతూ పనిచేసే రెవెన్యూ శాఖ చాలా కీలకమైందని, 250 సంవత్సరాల చరిత్ర మన శాఖకు ఉందని, అందరికంటే అధికంగా ఫోకస్ మనపై ఉంటుందని అన్నారు. ఒవెన్యూ చట్టాలు, రెవెన్యూ వ్యవస్థ పట్ల పూర్తిగా అవగాహన ఉండాలని అన్నారు. క్షేత్రస్థాయి పరిధిలో ఎప్పటికప్పుడు గమనిస్తూ నూతన పద్ధతులను త్వరగా అర్థం చేసుకోవాలని, సమస్యాత్మక పరిస్థితులలో వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

భూ చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలని, మనకు వచ్చే ప్రతి దరఖాస్తును చట్టం ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని, భూ లావాదేవీల పరిష్కారంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని, నియమ నిబంధనలకు అనుగుణంగా విధులను నిజయితీగా చేయాలని అన్నారు.

మనం చేసే మంచి పని ప్రజలందరికీ ఉపయోగపడాలని, మన పేరు గుర్తు లేకపోయినా, మన పని శాశ్వతంగా గుర్తుంటుందని అన్నారు. నిజాయితిగా పని చేయాలని, ఒకసారి దారి తప్పితే అస్థిత్వం కొల్పోతామని, కాగితాల మీద మాత్రమే ఆధారపడకుండా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను తెలుసుకుంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజల కోసం మాత్రమే మనం ఉన్నామని గుర్తుంచు కోవాలని అన్నారు.విధి నిర్వహణలో ఎప్పుడు ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. హెల్త్, ఫ్యామిలీ, వర్క్, వర్షిప్ లను సమాంతరంగా బ్యాలెన్స్ చేయాలని అన్నారు. అనంతరం పని ప్రదేశాల్లో ఉద్యోగులకు ఉన్న సౌకర్యాలు, సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ మెరుగ్గా పని చేసేందుకు వీలుగా కార్యాలయాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో శిక్షకులు, విశ్రాంత ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సురేశ్ పొద్దర్, కలెక్టరేట్ పర్యవేశకులు టి. కరుణాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ జెండా

జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మార్చి 10 :



రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి లు పిలుపునిచ్చారు, మంగళవారంమండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో మండలగూడెం,రామరాయని బంగ్లా,మేకలగట్టు, దాసన్నగూడెం,రఘునాథపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగాముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డిలు మాట్లాడుతూ పార్టీ బలోపితం దిశగా రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లే సందర్భంగా ఈ నెల 16న శివునిపెల్లి పాలకుర్తి రోడ్డులో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచేతుల మీదుగా సుమారు 800 కోట్ల రూపాయలకు అభివృద్ధి పనులు నియోజక వర్గ ప్రజలకు అందే విధంగా శంకుస్థాపన కార్యక్రమాలు ఏర్పాటు చేయడమైనది. ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయడం కోసం సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి,పార్టీ బలోపేతం దిశగా,యువతను మహిళలు సోషల్ మీడియా సభ్యులు పార్టీలో భాగస్వామ్యం కల్పించే ఉద్దేశంతో గ్రామ గ్రామన కమిటీలు ఏర్పాటు చేయనైనది.గ్రామాల అభివృద్ధి ద్యేయంగా నియోజక అభివృద్ధికి కృషి చేస్తున్న కడియం శ్రీహరి రాబోయే నాలుగు సంవత్సరాలకు చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల నుండి తెలుసుకుంటూ ,మండల అభివృద్ధికి ఒక బుక్ లెట్ తయారు చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజి జిల్లా నాయకులు మేకల నరేందర్ నామాల బుచ్చయ్య మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ ,జిల్లా కార్యదర్శి మంద రమేష్ ప్రధాన కార్యదర్శి కావటీ భాస్కర్ యాదవ్ జిల్లా యూత్ అధ్యక్షులు బోనస్ క్రాంతి కుమార్ నీలం యువరాజు, గాదె మహేందర్ రెడ్డి,ఎండీఇబ్రహీం పాషా, కడారి చిన్న నగేష్, తాటికొండ వెంకటేష్ యాదవ్ మినుముల,వెంకటరెడ్డి కొయ్యడ ప్రభాకర్ బిర్రు మధు, కడారి రవి జనగామ మార్కెట్ డైరెక్టర్లు ఎండి బాష్మియా,తోటకూర రమేష్ బంద కుమార్,పేర్ని రవి, రాజు కుమార్ వివిధ గ్రామల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీ, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి ....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, పరిశీలించి పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అన్నారు.సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బేతిని అప్పారావు చీపురికుంట చెరువు (సర్వే నెంబర్ 280 లో 6 ఎకరాల 1 గుంట)కు నిధులు కేటాయించి పునరుద్ధరణ, ఆక్రమణల తొలగింపు, రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరగా మండల తహసిల్దార్, నీటి పారుదల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రఘునాథ పాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ రావు తన సంతకం ఫోర్జరీ చేసి సర్వ్ నెంబర్ 284 లో 38 గుంటల తప్పుడు డాక్యుమెంట్ తయారు చేసి పాస్ బుక్ పొందటంపై విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ రఘునాథపాలెం మండలంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సింగరేణి మండలానికి చెందిన సయ్యద్ చాంద్ పాషా సర్వే నెంబర్ 161 నందు ఉన్న పట్టా భూమిలో 1981 సంవత్సరంలో ఇల్లు కట్టుకొని ఉంటున్నానని, ఈ ఇంటి స్థలం నిషేదిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.శ డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సియం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 10 : ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వేస్ట్ జోన్ డీసీపీ రాజ మహేం ద్ర నాయక్ ఘన్ పూర్ డివిజినల్ పోలీస్ అధికారులతో కలిసి పాలకుర్తి రోడ్డు లోని శివుని పల్లిలో స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ సంబంధించి పోలీస్ పార్కింగ్ స్థలాలు, హెలిప్యాడ్, పరిశీలించడంతో పాటు ముఖ్యమంత్రికి కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తు పై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయి లో సమీక్షా జరిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో ప్రప్రథమంగా చొప్పదండి సొసైటీలో జనరిక్ మందుల దుకాణం ప్రారంభం

- 70 శాతం చౌక ధరతో అన్ని రకాల మెడిసిన్స్ లభిస్తాయి
- ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలి
- సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి
- జనరిక్ మందుల షాపు ఏర్పాటుకు తోడ్పాటు అందించిన - ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సత్కరించిన సొసైటీ పాలక వర్గం



చొప్పదండి/ కరీంనగర్, మార్చి 10 (అక్షరం న్యూస్)

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి సారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నడిచే జనరిక్ మెడికల్ షాపు ను సోమవారం రోజున చొప్పదండి సొసైటీ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి ప్రారంభించారు. చొప్పదండి పరిసర ప్రజలకు అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన ఔషధాలు అందించడానికి లాభాపేక్ష లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కట్టుబడి ఉందని, కేవలం చొప్పదండి మండలం వారే కాక చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్రోడ్డులో ఉన్న సహకార సంఘం మెడికల్ షాపును వినియోగించుకొని , తక్కువ ధరకు మెడిసిన్స్ పొందవచ్చని వెల్మ మల్లారెడ్డి అన్నారు.దేశంలోనే నెంబర్ వన్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం గా ఉన్న చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిగా తమ పాలకవర్గం ఆధ్వర్యంలో చవక ధరల నాణ్యమైన మందుల దుకాణం ప్రారంభించడం ఆనందకరంగా ఉందని, ఇందుకు అనుమతులు రావడానికి అన్ని విధాలుగా సహకరించి సమన్వయం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి చొప్పదండి మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేంద్ర మోడీ ప్రభుత్వ జనరిక్ మెడికల్ షాపును మొట్టమొదటిసారిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ముద్ధం మహేష్ గౌడ్ , సింగిల్ విండో డైరెక్టర్ లందరికీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి నాయకులు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం భూంరెడ్డి, గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం. మాజీ జడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ లు బత్తుల లక్ష్మీనారాయణ, తోట కోటేశ్,మాజీ సర్పంచ్ లు వెల్మ నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి,రమణారెడ్డి, అర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతి రావు, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కోస్న తిరుపతి రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి,నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ,మంగళారపు మల్లారెడ్డి, సత్తూ నర్సయ్య, లంబు రాజిరెడ్డి, రెవెల్లి బాలయ్య,మాజీ కౌన్సిలర్ లు, దండే కృష్ణ, మాడూరి శ్రీనివాస్ నలు మాచు రామకృష్ణ, రైతులు గుర్రం నంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాములు మల్లయ్య ,శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనరిక్ మెడికల్ షాపు ప్రారంభానికి తోడ్పడ్డ మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని చొప్పదండి సొసైటీ చైర్మన్, పాలక వర్గం వారు సత్కరించారు.చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో జనరిక్ మెడికల్ షాపు ఏర్పాటులో తోడ్పాటు అందించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు , చొప్పదండి మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సొసైటీ ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి , పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించి, శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియ చేశారు.

## పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం



ఓదెల/పెద్దపల్లి మార్చి 10(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో ఊర పోచమ్మ దేవాలయ పునర్ నిర్మాణంలో భాగంగా ఆలయ పై కప్పు ( స్లాబ్ ) పూజా కార్యక్రమాలు ప్రారంభించిన గ్రామ పెద్దలు ఊరుని కాపాడే కూర పోచమ్మ తల్లి నూతన గుడి నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆలయానికి స్లాపు చేశారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్లాపు నిర్వహణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఓదెల గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపీటీసీలు బోడకుంట లక్ష్మీ చిన్న స్వామి, బోడకుంట శంకర్, నాయకులు చీకట్ల మొండయ్య, ఓదెల మల్లికార్జున దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, గ్రామంలోని వివిధ కుల సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు. పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, గోపతి ఎల్లయ్య, బోగే సదానందం, తీర్థాల రాజారాం, మీనుగు సంతోష్, కంకిరెడ్డి సతీష్, గోలి చంద్రమౌళి,ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, రా పెల్లి రాజయ్య, వంగ రాయమల్లు, మంద కొమరయ్య, అల్లం సతీష్, దాసరి కోటి, రాచర్ల ఓదెలు, రాచర్ల ప్రభాకర్, తీర్థాల శ్రీనివాస్, గెల్లు మల్లేష్, సూత్రాల స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు



ఓదెల/పెద్దపల్లి మార్చి 10(అక్షరం న్యూస్)

బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కుంగ్ ఫు %డ% కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో భాగంగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనూరు విద్యార్థినులు కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిలో కే. అక్షిత, ఎం. రవస్పందన, ఎండి. అయిషా, కే.శ్రీ హర్షిత గోల్డ్ మెడల్ సాధించారు ఆర్. శ్రావ్య శ్రీ, ఎం. హరిణి సిల్వర్ మెడల్ సాధించారు. కాగా ఎనిమిది మంది విద్యార్థినులు కాంస్య పథకము సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు ఏ ఏ పీ సి చైర్మన్ శ్రీమతి మాటూరి సుమలత , ఉపాధ్యాయులు, మన ఊరి మనబడి పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు కరాటే మాస్టర్ శ్రీ రమేష్ ని సహకరించిన పీడీ సదయ్య గని విద్యార్థినులను అభినందించారు.

## 18న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన సభను విజయవంతం చేయండి....



బొడ్డు దయాకర్ మాదిగ

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 10: ఈనెల 18న పద్మశ్రీ మందకృష్ణ సన్మాన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ అన్నారు సోమవారం

మండల కేంద్రంలోని స్థానిక ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ మాదిగఆధ్వర్యంలో మాదిగ మాజీ ప్రజా ప్రతినిధుల మరియు నాయకుల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా మాదిగలకే కాకుండా ఈ సమాజానికి ఎమ్మార్పీఎస్ ద్వారా సేవ చేస్తున్నటువంటి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డులను ప్రకటించడం యావత్ మాదిగ జాతికి గర్వకారణమని అన్నారు,అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 18న స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రానికి విచ్చేయుచున్న సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల మాదిగలు మరియు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని మందకృష్ణ మాదిగ సన్మాన సభను రాజకీయాలకతీతంగా విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు, కార్యక్రమం విజయవంతం కొరకు అన్ని రాజకీయ పార్టీల మాదిగ మాజీ ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు గ్రామ ప్రజ లను అధిక సంఖ్యలో సమీకరించి సన్మాన సభను విజయవంతం చేయవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు

ఈకార్యక్రమంలో నియోజకవర్గ దళిత నాయకులు బొడ్డు ప్రభుదాస్, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, తోపాటు తో పాటు మండలంలోని మాదిగ మాజీ ప్రజా ప్రతినిధులు తూడి ఐలయ్య, తోకల విజయ విజయ్, తిప్పారపు రవీందర్, జేరిపోతుల మహేందర్, ముసిపట్ల విజయ్, జీడి కంటే రాజ్ కుమార్, ఇల్లందుల రవి , షాడ మహేందర్, ముక్క పరశురాములు, బద్దుల నాగయ్య, గంపల రాములు, సింగపురం రవి, తూడి యాదగిరి, కొలిపాక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చొరవతో ఆరు మాసాల వరకు నో ఫికర్..హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండం లో పనిచేసే సుమారు 3000 మంది కాంట్రాక్టు కార్మికుల కల నెరవేరింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి గేట్ పాస్ కోసం పడే తిప్పలు తప్పాయి. ఆరు నెలలకోసారి ఇక గేట్ పాస్ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇదంతా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కృషితో జరగడం కార్మికుల్లో ఆనందం వెలి విరిసింది.ఈ మేరకు గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంట్రాక్టు కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కొందరు కాంట్రాక్ట్ కార్మికులకు గేట్ పాసులను అందించారు.దీంతో రామగుండం ఎన్టీపీసీ విద్యుత్ పరిశ్రమలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులకు ఒకసారి గేట్ పాస్ రెన్యువల్ చేసుకోవాలంటే కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యేవారు. ఈ విషయంలో పలుమార్లు అధికారుల దృష్టికి కార్మిక నేతలు తీసుకువెళ్లిన యాజమాన్యం స్పందించలేదు అయితే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తీవ్రస్థాయిలో చొరవ తీసుకొని రామగుండం ఎన్టీపీసీ అధికారులతో పలుమార్లు చర్చించి సమస్యను పరిష్కరించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇకపై కాంట్రాక్ట్ కార్మికులు ఏడాదిలో రెండుసార్లు మాత్రమే గేట్ పాస్ తీసుకుంటే సరిపోతుందని అన్నారు. గత పాలకులు కార్మికుల సమస్యలు పరిష్కరించమంటే ధర్నాలు... నిరసనలు చేశారని, ఎన్టీపీసీ యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి ఉన్న గేట్ పాసుల సమస్యలు పరిష్కారమయ్యాయని ఆయన పేర్కొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు 200 కోట్లు మంజూరు..

**సిఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి నియోజకవర్గ ప్రజా పక్షాన కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చ్/ వైరా 10 (అక్షరంన్యూస్)వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ..వైరా నియోజకవర్గానికి 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం.. మంజూరైన 200 కోట్లు.. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి రైతు రుణమాఫీ 2 లక్షలు, చేసి రైతు భరోసా ఇందిరమ్మ రాజ్యంలో అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదని, తెలియజేస్తున్నారు.. గత ప్రభుత్వం 7 లక్షల 19 వేల కోట్లు అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని దివాలా తీసిన పరిస్థితి చూస్తున్నాం.. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడి కల సహకారం చేయాలని ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని బృహత్కర కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు సాగుతుంది..ఈనాటి కూడా రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు 600 కోట్లు వడ్డీ కడుతూ వస్తుంది.. గత రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లను నెరవేర్యం చేసి వాళ్ళని అప్పులపాలు చేసే గతంలో మొదలుపెట్టిన పనులు పూర్తి చేయలేక వారిని అప్పుల పాలు చేసి సెక్రటేరియట్ చుట్టూ తిరుగుతూ వారు బాధను వెళ్ళబోచ్చుకుంటున్నారు.. ఈ పాపం గత ప్రభుత్వాన్ని కాదా అని నిలదీసినారు..ఈరోజు ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న తాత మధు సోయలేని మాటలు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటూ ప్రజలకు మాయమాటలు చెబుతున్నారు గత ప్రభుత్వం చేసిన అరాచకాలను మేము ప్రతి ఒక్కటి ప్రజలకు వివరిస్తూ ఉంటాం మీరు ఎన్ని మాటలు చెప్పినా ప్రజలు మిమ్మల్ని విశ్వసించడానికి సిద్ధంగా లేరని తాత మధును హెచ్చరించినారు...గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడ్డారు ఇందిరా సాగర్ పేరును తీసేసి సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి వేలకోట్లు దండుకున్న ఘనత మీ ప్రభుత్వాన్ని అది గుర్తులేదా అని తాత మధు ని హెచ్చరించినారు.. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీతారామ ప్రాజెక్టుని రీఓపెన్ చేసి గోదావరి జలాలను వైరా రిజర్వాయర్కు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దాని ఈరోజు నీళ్లు అందించడం ద్వారా రైతులు ఆనందం వ్యక్తపరిచారు అది చూసి వార్వలేక కారు కూతలు బీఆర్ఎస్ నాయకులు... ఈ కార్యక్రమం కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుల దాసరి దానియేలు, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, బీడీకే రత్నం, మచ్చ బుజ్జి, పల్లపు కొండలు, మచ్చ రామారావు, వీరంశెట్టి సీతారాములు, జవ్వాజి నాగరాజు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, కోసూరి శ్రీను, శీలం సురేందర్ రెడ్డి, గద్దె మల్లికార్జున్, మల్లు రామకృష్ణ, నరవనేని అశోక్, నగనబోయిన కృష్ణ, రాయల పుల్లారావు, జయరాజు, పుల్లంరాజు, పనితి సురేష్, గుగులోతు భీముడు, ధరావత్ వినోద్, తదితర గార్లు పాల్గొన్నారు...

## పండితాపురం లో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న తెలంగాణ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, ఏపూరి మహేందర్,మేకల మల్లిబాబు యాదవ్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా ఈనెల 8వ తారీకు నుండి 11 వ తారీకు వరకు జరుగు జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది మరియు సోమవారం నాడు ఊరేగింపు ఉత్సవం జరిగింది ఈ సందర్భంగా సోమవారం టిపిసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్ స్వామివారిని దర్శించుకున్నారు. వారికి గ్రామ పెద్దలు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పూజారులతో మేళతాళాలతో ఎదురు వెళ్లి శాస్త్రోక్తంగా

ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తదనంతరం స్వామివారిని దర్శించుకుని, ఖమ్మం జిల్లాలో విశేష ప్రాచుర్యం పొందిన, మా ప్రాంత పురాతనమైన దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దేవాలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తే బాధ్యత తీసుకుంటానని, స్వామివారి కరుణాకటాక్షాలు వల్ల గ్రామాలు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటున్నామని రాంరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాకతీయుల కాలంలో ప్రతిష్టించబడిన నాటి నుండి సాంప్రదాయపరంగా శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమాలు మహాశివరాత్రి తర్వాత వచ్చే పాల్గొన శుద్ధ ఏకాదశి నాడు జరుపుతున్నామని ఎంతో మహిమగల దేవుడని, ప్రతి సంవత్సరం నాలుగు రోజులపాటు జాతర కార్యక్రమం వైభవంగా జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, రా%శీ% రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు రామకృష్ణ, కొంగర మాధవరావు, నల్లమోతు లక్ష్మయ్య, దమ్మాలపాటి సత్యనారాయణ భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, మద్దినేని రమేష్, శీలం పుల్లయ్య, బత్తుల నాగరాజు భూక్యా నాగేంద్రబాబు, దిండిగల శబరినాథ్, దొడ్ల వేణు, బత్తుల వీరబాబు, పసుమర్తి సత్యం, కొమ్మినేని అప్పారావు, ధరావత్ అనురాధ బత్తుల వీరబాబు బత్తుల ఉపేందర్ దండగల దేవేంద్ర దొడ్ల మల్లేశం బండి ఉపేందర్ బండి లక్ష్మీనర్సు, బానోతు రామచంద్రు, మొగిలి శ్రీనివాస్ మరియు తదితరులు భక్త బృందం పాల్గొన్నారు.

## రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ




జనగామ జిల్లా / రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మార్చి 10 :

రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం స%శీ%దర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు, రికార్డ్ గదులను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల సమాచారం, స్టేషన్ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ మొక్కల పెంపకం పై సీపీ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తూ అందుబాటులో ఉండాలన్న ఆయన సూచించారు, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా 24 గంటలు ప్రజల కోసం పనిచేయాలని ఆయన కోరారు సీపీ వెంట వేస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ భీం శర్మ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు

## ప్రేమ వ్యాపారంగా మారితే.. విడిపోవడమే బేటర్ : తమన్నా

పెళ్లి కాకముందే బెస్ట్ కపుల్స్ అనిపించుకున్నారు తమన్నా, విజయ్‌వర్మ. అయితే.. ఇప్పుడు హటాత్తుగా ఇద్దరూ విడిపోయారనే వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అయితే.. ఈ విషయాన్ని వారు మాత్రం ధృవీకరించలేదు. అయితే.. ఇటీవలే ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ తమన్నా మాట్లాడిన మాటలు.. వారి బ్రేకప్‌కు బలాన్నిస్తున్నాయి. ప్రేమలో స్వేచ్ఛ ఉండాలి. కట్టడి ఉండకూడదు. ప్రేమలో ఎమోషన్స్ ఉండాలి. అంచనాలు ఉండకూడదు. అలా వుంటే అది ప్రేమకాదు. వ్యాపారం అవుతుంది. ఎప్పుడైతే ప్రేమ వ్యాపారంలా మారుతుందో.. అప్పుడు కలిసి ఉండటం కంటే విడిపోవడం బెటర్.’ అంటూ స్పందించింది తమన్నా. ఆమె మాటలు విన్న వారంతా బ్రేకప్ విషయంపై ఓ అభిప్రాయానికి వచ్చేస్తున్నారు.



## బీజేఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి కి మాతృవియోగం

**పరామర్శించిన శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్**

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 10 / అక్షరం న్యూస్ :


బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డికి మాతృ మూర్తి అనారోగ్యం తో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న



రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ తో కలిసి కృష్ణారెడ్డి నివాసానికి అనంతమ్మ మృతదేహానికి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# క్రీడోదయం

## రష్మికకు మద్దతుగా నిలిచిన కొడవ



కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హోం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వండ నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నా యకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు. ఆమె 2010లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీలో ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిందని.. కానీ ఇప్పుడు ఎన్ని ఆహ్వానాలు ఇస్తున్నా ఆమె కర్ణాటకను సందర్శించడానికి నిరాకరిస్తుందని చెబుతున్నారు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్నాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మికపై ఎమ్మెల్యే రవి విమర్శల నేపథ్యంతో వెంటనే భద్రత కల్పించాలని కోరారు నాచప్ప. రష్మిక ఇప్పటివరకు ఈ వివాదంపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మద్దతుగా అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.

## ఐఫాలో లాపతా లేడీస్ సంచలనం..

### ఏకంగా పది అవార్డులు

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే 'ఐఫా' అవార్డ్స్ వేడుక రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఘనంగా ముగిసింది. జైపూర్ ఎగ్జిబిష కన్వెన్షన్ సెంటర్‌లో ఈ నెల 8వ తేదీన అట్టహాసంగా ప్రారంభమైన ఈ వేడుక.. ఆదివారంతో ముగిసింది. మొదట డిజిటల్ అవార్డులను ప్రకటించిన నిర్వాహకులు.. ఆదివారం రాత్రి చలనచిత్ర అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో కిరణ్ రావు దర్శకత్వంలో వచ్చిన 'లాపతా లేడీస్' సంచలనం సృష్టించింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటి, ఉత్తమ కథ ఇలా ఏకంగా పది కేటగిరీల్లో అవార్డులు గెలుసుకుని సత్తా చాటింది. 'భూల్ భూలయ్యా 3'కు ఉత్తమ నటుడిగా కార్తిక్ ఆర్యన్ అవార్డు సొంతం చేసకున్నారు. బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ ప్రొడక్షన్‌లో వచ్చిన చిత్రం 'లాపతా లేడీస్' . ఆయన మాజీ భార్య కిరణ్ రావ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించింది. జమ్తారా వెబ్‌సిరీస్ ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ్ ఈ మూవీలో హీరోగా నటించగా.. భోజ్‌పురి నటుడు రవి కిషన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా గతేడాది మార్చి 1న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రం ఇప్పటికే పలు ప్రతిష్మాత్మక అవార్డులను అందుకున్నది. సుప్రీం కోర్టు ఆవిర్భవించి 75 ఏళ్లు అయిన సందర్భంగా.. కోర్టు అడ్మినిస్ట్రేట్ వేడుకల్లోనూ ఈ చిత్రం ప్రదర్శితమైంది. 2001లో సాగే కథ ఇది. పల్లెప్రాంతానికి చెందిన ఇద్దరు పెళ్లికూతుళ్లు రైలు ప్రయాణంలో అనుకోకుండా తారుమారు అవుతారు. ఆ తర్వాత ఎ లాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి? అనేదే ఈ చిత్ర కథ. భారతీయ సమాజంలో కట్టుబాట్ల పేరుతో మహిళల స్వేచ్ఛను హరిస్తున్న తీరుని, వారి ఆకాంక్షలను అణచివేస్తున్న ధోరణిని సందేశాత్మకంగా ఈ చిత్రంలో ఆవిష్కరించారు. ఓ వైపు నవ్విస్తూనే మరోవైపు సీరియస్ అంశాలను చర్చకు తీసుకొచ్చిందీ చిత్రం.

## అనవసరమై పుకార్లు వద్దు, థాంక్స్

### సోషల్ మీడియాలో పుకార్లపై జడ్డూ



2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత టీమ్‌ఇండియా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తారని కథనాలు వచ్చాయి. అయితే ఈ ప్రచారంపై రోహిత్, విరాట్ ఆదివారం మ్యాచ్? అనంతరం స్పందించారు. ఇప్పట్లో రిటైర్మెంట్ ఆలోచనలు లేవని క్లారిటీ ఇచ్చేశారు. కానీ, జడేజా మాత్రం కచ్చితంగా వైట్?బాల్ క్రికెట్?కు గుడ్? బై చెబుతాడని ప్రచారం కొనసాగింది. ఫైనల్ మ్యాచ్?లో జడేజా తన బౌలింగ్ కోటా పూర్తి చేసిన తర్వాత విరాట్?ను హగ్ చేసుకున్నాడు. అయితే జడ్డూ తన కెరీర్?లో ఆఖరి స్పెల్ బౌలింగ్ చేసేశాడని, అందుకే విరాట్? ఎమోషల్ హాగ్ ఇచ్చాడని వార్తలు వచ్చాయి. కానీ, మ్యాచ్ తర్వాత జడ్డూ కూడా తన రిటైర్మెంట్ గురించి మాట్లాడలేదు. ప్రస్తుతం తన రిటైర్మెంట్?పై ప్రచారం సాగుతున్న నేపథ్యంలో జడ్డూ తాజాగా స్పందించాడు. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేశాడు. 'అనవసరమై పుకార్లు వద్దు, థాంక్స్' అంటూ ఇన్?స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చాడు. అంటే తన రిటైర్మెంట్?పై వస్తున్నవన్నీ రూమర్సే అని జడ్డూ ఈ విధంగా క్లారిటీ ఇచ్చేశాడు. తాను కూడా మరికొంత కాలం వన్డేల్లో కొనసాగనున్నట్లు చెప్పకనే చెప్పాడు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. ఓ వైపు ట్రోఫీ నెగ్గిన ఆనందం, మరోవైపు సీనియర్లు ఇంకా జట్టులో కొనసాగుతున్నందుకు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఛేజింగ్ చివర్లో హార్దిక్ పాండ్య ఔట్ అవ్వడం వల్ల రవీంద్ర జడేజా క్రీజులోకి వచ్చాడు. అప్పటికి భారత్ విజయానికి 15 బంతుల్లో 11 పరుగులు కావాలి. జడ్డూ తాను ఎదుర్కొన్న తొలి రెండు బంతుల్లో 4 పరుగులు చేశాడు. ఇక 7 బంతుల్లో 2 పరుగులు కావాల్సి దశలో జడ్డూ ఫోర్ బాది, ఒక ఓవర్ మిగిలి ఉండగానే మ్యాచ్ ముగించేశాడు. అనంతరం పుష్ప రేంజ్?లో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. జడ్డూ అంటే నేషనల్ కాదు ఇంటర్నేషన్ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు.

## అయ్యర్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు

### అతడు ఓ సైలెంట్ హీరో అంటూ పొగడ్తలు

ఛాంపియన్స్ ట్రోఫీలో నిలకడగా రాణించిన టీమ్‌ఇండియా టైటిల్ దక్కించుకుంది. ఈ టోర్నీలో జట్టు మొత్తం అద్భుతంగా రాణించింది. ఒక్కో మ్యాచ్?లో ఒక్కో ప్లేయర్ అదరగొట్టాడు. ఈ విజయంలో జట్టులోని ప్లేయర్లంతా ముఖ్య పాత్ర పోషించారు. మరీ ముఖ్యంగా యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్. నాలుగో స్థానంలో వచ్చిన అయ్యర్ ఈ టోర్నీలో జట్టుకు వెన్నుముకలా నిలబడ్డాడు. దీంతో కెప్టెన్ రోహిత్ శర్మ అయ్యర్?పై ప్రశంసలు కురిపించాడు. ఫైనల్ మ్యాచ్ అనంతరం అయ్యర్ గురించి రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అతడు ఓ సైలెంట్ హీరో అని హిట్?మ్యాన్ కొనియాడాడు. 'పరిస్థితులు కష్టంగా ఉంటాయని మాకు తెలుసు. కానీ, అందుకు మేము బాగా అలవాటు పడ్డాం. ఛాంపియన్స్ ట్రోఫీలో మొదటి మ్యాచ్ బంగ్లాతో ఆడాం. ఆ మ్యాచ్?లో 230 పరుగుల లక్ష్య ఛేదనే. కానీ వికెట్ కొంచెం నెమ్మదిగా ఉందని మాకు తెలుసు. అప్పుడు భాగస్వామ్యాలు నెలకొల్పడం అవసరం. అప్పుడు శ్రేయస్ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు' 'పాకిస్థాన్, కివీస్?తో ఆడిన లీగ్ మ్యాచ్?ల్లోనూ శ్రేయస్ ఆదుకున్నాడు. ఇక ఫైనల్ మ్యాచ్?లో నేను మూడో వికెట్?గా ఔటయ్యాను. ఆ పరిస్థితుల్లో జట్టుకు 50-70 పరుగుల భాగస్వామ్యం అవసరం. అప్పుడు శ్రేయస్ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ చేశాడు. అతడు ఈ టోర్నమెంట్?లో సైలెంట్ హీరో అని మర్చిపోవద్దు' అని రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ టీమ్?ఇండియాకు చాలా కీలకమయ్యాడని రోహిత్ అభిప్రాయపడ్డాడు. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో విరాట్ కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడని కొనియాడాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టు కష్టకాలంలో ఉన్నప్పుడు శ్రేయస్ ఆదుకున్నాడని హిట్?మ్యాన్ ప్రశంసించాడు. కాగా, గతేడాది అయ్యర్ తన కెరీర్‌లో కఠిన పరిస్థితులను చవిచూశాడు. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా అయ్యర్‌ను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో ఎవరు కీలకం?



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 భారత్ కైవసం చేసుకున్న తరువాత దేశమంతా టీమ్ ఇండియా ఆటగాళ్లపై ప్రశంసలు కురిపిస్తోంది. ఒక్క ఓటమి లేకుండా అందర్నీ ఓడిస్తూ ఫైనల్‌కు చేరుకున్న తీరుకు హ్యాట్సాప్ చెప్పక తప్పదు. లీగ్ దశ నుంచి సెమీఫైనల్స్, ఫైనల్స్ అన్నింటా టాస్ ఓడినా విజయం మాత్రం దూరం కాలేదు. రోహిత్ శర్మ నేతృత్వంలో టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కైవసం చేసుకోవడంలో క్రెడిట్ ఎవరికి దక్కుతుందనేది ప్రధానంగా ఇప్పుడు చర్చనీయాంశమైంది. ముఖ్యంగా రోహిత్ శర్మకు పెద్ద పీట వేయాలి. ఎందుకంటే డెడ్లీ పిచ్‌పై నలుగురు స్పిన్నర్లతో రంగంలో దిగి ఎప్పటికప్పుడు బౌలింగ్ మార్చుతూ సమయానుకూలంగా వికెట్లు దక్కించుకుని టీమ్ ఇండియాను విజయం దిశగా నడిపించాడు. అద్భుతమైన ఫామ్‌తో అందరి నోళ్లు మూయించాడు. సీనియర్లు ఇక ఆటకు దూరం కావల్సిందే, రిటైర్‌మెంట్ ప్రకటించాల్సిందే అంటూ వచ్చిన విమర్శలు ఇప్పుడు ఆగిపోయాయి. ఎందుకంటే జట్టు విజయంలో ఆ సీనియర్లే దిక్కయ్యారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లా, కేఎల్ రాహుల్ అవసరానికి తగ్గట్టుగా ఆడి రాణించారు. ఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ చెలరేగడం, పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి సెంచరీతో సమాధానం చెప్పడం, సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ నిలబడి గెలిపించడం అందరికీ తెలిసిందే. మొన్నటి వరకు విమర్శలు ఎదుర్కొన్న ఈ ముగ్గురు సీనియర్లు జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఇక టీమ్ ఇండియా విజయంలో బౌలర్లదే పైచేయి అని చెప్పాలి. ఎప్పటికప్పుడు వికెట్లను పడగొడుతూ ప్రత్యర్థి జట్లను ఇరకాటంలో పెట్టగలిగారు. ముఖ్యంగా మొహమ్మద్ షమి, వరుణ్ చక్రవర్తిలు చెరో మ్యాచ్‌లో ఐదు వికెట్ల ఫీట్ సాధించడం విశేషం. ఇక కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ స్పిన్‌తో ప్రత్యర్థుల్ని కట్టడి చేయగలిగారు. మొత్తానికి బౌలర్లు, సీనియర్లు కలిపి ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియాను ఛాంపియన్‌గా నిలిపారు.

## అందమైన భామతో కలిసి స్టేడియంలో మెరిసిన చాహల్


భార్య ధనుశ్రీతో అధికారికంగా విడాకులు తీసుకున్న తరువాత టీమ్ ఇండియా లెగ్ స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ ఒంటరి జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. కానీ ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్‌లో ఓ అందమైన భామతో హుషారుగా కన్పించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియో వైరల్ అవుతున్నాయి. ఈ అందమైన భామ ఎవరనే చర్చ నడుస్తోంది. దుబాయ్ వేదికగా ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా విజయంతో పాటు మరో దృశ్యం చర్చనీయాంశంగా మారింది. భార్య ధనుశ్రీతో విడాకులు తీసుకున్న తరువాత నిన్న ఒక్కసారిగా స్టేడియంలో మెరిశాడు. అది కూడా ఓ అందమైన భామతో కలిసి. అమ్మాయి పక్కన కూర్చుని మ్యాచ్ అసాంతం ఎంజాయ్ చేశాడు. చాహల్ పక్కన ఉన్న అమ్మాయి ఎవరనే చర్చ మొదలైంది. ఈ ఫోటోలు, వీడియోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీతో డేటింగ్ చేస్తున్నాడంటూ ఊహాగానాలు వస్తున్నాయి. అసలీ అందమైన భామ ఎవరు..ఏమా కథ. ఈ అమ్మాయి పేరు ఆర్‌జే మహ్వాష్. సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేట్ చేస్తుంది. ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఆమె వాయిస్‌కు డిమాండ్ ఉంది. బిగ్‌బాస్, నెట్‌ఫ్లిక్స్‌లో సిరీస్ చేసేందుకు ఆఫర్ కూడా వచ్చిందని తెలుస్తోంది. సెక్షన్ 108 సినిమా ఈమెనే నిర్మించింది. ధనుశ్రీతో విడాకుల తరువాత యుజువేంద్ర చాహల్ ఈమెతో సన్నిహితంగా ఉంటున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఇద్దరి డేటింగ్ గురించి వార్తలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. గత ఏడాది క్రిస్మస్ విందులో కూడా ఇద్దరూ కలిసి కన్పించారు. ఉత్తరప్రదేశ్ అలీగఢ్ యూనివర్శిటీలో డిగ్రీ చేసిన ఆర్‌జే మహ్వాష్ ఆ తరువాత ఢిల్లీలోని జామియా మిల్లియా యూనివర్శిటీలో మాస్ కమ్యూనికేషన్ పీజీ చేసింది. రేడియో జాకీగా కెరీర్ ప్రారంభించిన ఆర్‌జే మహ్వాష్ భారీగా అభిమానుల్ని సంపాదించుకుంది.

## బీజేఎంసీలో పారిశ్యుద్ధంపై ప్రత్యేక చొరవ

కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 10 / అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వెల్లడించారు. సోమవారం కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ డివిజన్ సాయిబాబా నగర్ కాలనీ రహదారిపై జరుగుతున్న స్వీపింగ్ పనులను పరిశీలించారు. 18 వ డివిజన్ ఎస్ వి బి ఎస్ నగర్ కాలనీ, 19 వ డివిజన్ లోని అభ్యుదయ నగర్ కాలనీలలో ఇంటింటికి చేత



సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికంగా చెత్త సేకరణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని అన్నారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు శ్రీధర్, జగన్మోహన్, యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609